بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ


సీరతున్నబీ సల్లం సంచిక

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

Weekly
**BADAR** Qadian
TELUGU

సంపుటి 5
సంచిక 33
వార్షిక చందా 500/- రూ॥

POSTAL REG NO GDP-38/2020-2022 13 ఆగస్టు 2020, 22 జుల్ హజ్ 1441 హిజ్రి ఖమ్రీ, 13 జహూర్ 1399 హిజ్రి శంసీ.




సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్


## సయ్యుద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ఖానా కాబా బాహ్యా రూపంలో సత్యాన్వేషుల కొరకు ఒక ఉదాహరణగా చేయబడెను. అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. చూడుము! ఇది నా గృహము. ఈ హజ్రె అస్వద్ (నల్ల రాయి) నా ఆస్థాన శిల్పము. మానవుడు బాహ్యా రూపంలో తన ఆదరాభిమానములను వ్యక్తపరచుటకు నేను ఈ ఆదేశమునిచ్చితిని. కావున కాబా యాత్ర చేసేవారు దైవ ప్రేమలో లీనమై సర్వము మరచిపోయారని తెలుపుతు కాబా ప్రాంతములో బాహ్యా రూపంలో దాని చుట్టు ప్రదక్షిణము చేస్తారు.”

(చశ్మ మారిఫత్-రూహాని ఖజాయిన్ సంపుటి 23 పుట 100)



Printed

## వారి నామము ముహమ్మద్ (సల్లం)

## నా మదిలో వారే వున్నారు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యము

వారే మా నాయకులు, వారి వల్లనే జ్యోతి మొత్తము గలదు
వారి నామము ముహమ్మద్ (సల్లం) నా మదిలో వారే వున్నారు

సందేశహరులందరు పవిత్రులే, ఒకరిని మించి ఒకరు
కాని దైవ ప్రాణులలో అందరిని మించిన మానవులు వీరే

మాజీలలో ఉత్తములు, వారి విశిష్టతలలో చంద్రుడు వున్నాడు
వారిపై ప్రతి ఒక్కరి చూపు పడుతుంది, సంపూర్ణ పూర్ణుడతడు

వారి వలె మరొకడు లేడు, వారి వలె మరో గొప్పవాడు లేడు
మేము వారిని చూశాము, కావున నిజమైన నాయకులు వారే

నేడు వారు ధర్మ రారాజు, ప్రవక్తల కిరీటం వారు
వారు పవిత్రులు, నిజాయితీపరులు, వారి ప్రశంస ఇదే

ఆ కాంతిపైనే నేను త్యాగమైతిని, నేను వారికే అంకితమైనాను
వారే ఉత్తములు, నా స్థాయి ఏమిటి, ఇదే తుది తీర్పు

❁❁❁

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 01 |
| పవిత్ర ఖుర్ఆన్ | 02 |
| హదీస్ | 02 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 03 |
| జల్సా సాలాన జర్మని ముగింపు సమావేశంలో హజ్రత్ "ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రపై ప్రసంగించిన ప్రసంగం " | 04 |
| ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే గొప్పవారు. | 13 |
| "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు" | 18 |


## ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు.

నీవు ఇట్లనుము, ఒకవేళ నీవు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నీవు నన్ను అనుసరించుము, ఫలితముగా అల్లాహ్ కూడ మిమ్ము ప్రేమించును, మీ పాపములను క్షమించును, అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు. (ఆలే ఇమ్రాన్ :32)

ఒకవేళ మనము అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, అల్లాహ్ తాలాతో మన దుఆలను ఆమోదింప జేసుకోదలచినచో, అల్లాహ్ అభిమానం మన హృదయాలలో జనింపజేసుకో దలచినచో అందుకు మనకు అల్లాహ్ తాలా ఒకటే మార్గంను సూచించినాడు. ఆ మార్గం ఏమిటనగా మీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చూపిన మార్గదర్శ మును అనుసరించినప్పుడే మీకు అది సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన ఆ మార్గదర్శనమును మనకు చూపుటకు, దానిని మనం అర్థం చేసుకొనుటకు, దానిక నుగుణముగా ఆచరించుటకు అతడు అనుచర వర్గం ద్వారా ఆ మార్గదర్శనమును మన వరకు చేరవేసి అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేసాడు. ఆదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పబడిన ప్రతి ఆదేశాన్ని ఆచరించి చూపేవారనే విషయమును కూడ మనము అర్థం చేసుకోవాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు, సుగుణాలు ఏ విధముగా ఉండేవని కొందరు అడిగిన ప్రశ్నకు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహా గారు కేవలం మూడు పదాలలోనే **కాన ఖుల్కుహు అల్ ఖుర్ఆన్** అనగా వారి (స) ఆచరణలు, సుగుణాలన్నియు పవిత్ర ఖురాన్‌లో పేర్కొన బడినట్లుగానే యుండేవని సమాధానం ఇచ్చారు. నేటి కాలంలో అల్లాహ్ తాలా మనపై మిక్కిలి ఉపకారం చేస్తూ తన దూత మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని ఈ కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌గా అవతరింపజేసి ప్రవక్తల ఉన్నత స్థాయిని, గౌరవమును ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మార్గదర్శనంను గూర్చిన సంపూర్ణ అవగాణ మనకు కల్పించెను.

సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి: ప్రవక్తలు, సందేశహరులు, ధర్మస్థాపకులు ప్రపంచములో ఏ ఉద్దేశంతో వచ్చెదరు? అనే విషయమును అన్వేషించు కోవాలి. వారు తమను పూజింప జేసుకోవడం కోసం ప్రపంచములో అవతరించరు. వారు కేవలం ఏకేశ్వర ఆరాధనను స్థాపించడం కోసం వచ్చెదరు. అంతేగాకా ప్రజలను వారి బోధనలకు అనుగుణముగా సంపూర్ణముగా అనుసరింప జేయుటకు, వారి వలే ప్రజలు తీర్చిదిద్దబడుటకు, చూపరులకు వారివలే పరివర్తనం చెందారని అనిపించునంతగా వారిని అనుసరింప జేసుకొనుటకు అవత రించెదరు. కాని బాధకరమైన విషయమేమనగా కొందరు వారి అవతరణ ఉద్ధేశమునే మర్చిపోతుంటారు. పైగా వారినే దేవునిగా భావిస్తుంటారు. ప్రజలు ఈ విధముగా వారిని గౌరవించడంను చూసి ప్రవక్తలు, సందేశహరులు, ధర్మ సంస్కర్తలు ఆనందించరు. ఏనాడు సంతోషించరు. వారి చర్యలను వారు ఆనంద ప్రాయముగా భావించరు. వారి సంతోషం కేవలం ప్రజలు వారిని పరిపూర్ణముగా అనుచరించడంలోనే ఉండును. మరియు నిజమైన దేవున్ని ఆరాధాంచుము, దైవ ఏకత్వంను విశ్వసించి, దానిపై స్థిరముగా యుండుమను వారి బోధనలను అచరించినప్పుడే వారు సంతోష పడుదురు. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగినది. ''**ఖుల్ ఇన్ కుంతుం తుహిబ్బునలల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబుకు ముల్లాహ్**'' (ఆలే ఇమ్రాన్ : 32) అనగా ఓ ప్రవక్త! నీవు వారికి తెలుపుము. ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. ఈ అనుసరణ ప్రతి ఫలముగా అల్లాహ్ మిమ్ము కూడ ప్రేమించును. అందుకే అల్లాహ్ ప్రియులుగా మారుటకు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే సాధ్యమవుతుందని కూలంకుశంగా అర్ధమవు చున్నది. అందుకే గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ప్రవక్తలు, సత్యవంతులు, సత్కార్యులు ప్రపంచములో ఏకేశ్వరో పాసానంనకు ఉదాహరణగా నిలుచుటకు వచ్చెదరు. ఏ వ్యక్తి అయినా వారి నిర్ధేశిత ప్రామాణికము ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా కేవలం వారి సన్నిధిలో మోకరిల్లుచూ, వారినే ఆపదలు తీర్చువారిగా భావించుకొన్నచో అట్టి వారు దేవున్ని దృష్టిలో ఎన్నడు గౌరవమును స్థాపించుకోలేరు. పైగా వారి ఇమాం వారి పట్ల తీవ్ర అయిష్టతను వ్యక్తం చేయడంను వారు ప్రళయ దినమున చూసెదరు.

(మల్ఫూజాత్ 6, పుట 288-289, 1985,లండన్)

కావున అన్నింటి కన్న ముందు ప్రక్తలు మనకు నేర్పించునది మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యున్నత స్థాయికి చేర్చినది కూడ కేవలం ఏకేశ్వరోపాసనంను స్థాపించడం. ఈ తపననే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో కూడ జనింప జేసారు. ఈ ఆంశంలో కూడ అత్యుత్తమ ఉదాహరణలు కూడ మనకు వారి (స) అనుచరులలో లభించును. అనుచరులు ప్రవక్త (స) నుండి ప్రత్యక్షముగా ప్రయోజనం పొందారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరాధనల స్థాయిని చూశారు, ఏకేశ్వరోపాసాన స్థాపనకై వారి ఆవేదనను చూసారు. అల్లాహ్ తో వారి (స) కి గల అభిమానము, భక్తి ప్రామాణికములను కూడ వారు చూశారు. ఫలితముగా వారిలో కూడ ఒక స్వచ్ఛమైన ఏకేశ్వోరోపాసాన ఇచ్ఛ కలిగింది. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శప్రాయమైన జీవిత కథనాలు మన వరకు చేరుటలో అనుచర వర్గం అలా ఎంతో క్రీయ శీలక బాధ్యతను నిర్వర్తించారు. ఇది కేవలం వారి క్రీయ శీలతతో కూడిన బాధ్యతయే గాకుండా దీనిని మనము వారి ఉపకారముగా కూడ చెప్పుకోవచ్చును.

**పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గొప్ప స్థాయి, గౌరవం.**
**నీతో విధేయతా ప్రతిజ్ఞ చేయువారు నిశ్చయముగా అల్లాహ్‌తోనూ విధేయతా ప్రతిజ్ఞ చేయుదురు.**
**వారి చేతిపై అల్లాహ్ చెయ్యి ఉన్నది.**

## (పవిత్ర ఖుర్ఆన్ బోధనలు)

اِنَّ الَّذِیۡنَ یُبَایِعُوۡنَکَ اِنَّمَا یُبَایِعُوۡنَ اللّٰہَ ؕ یَدُ اللّٰہِ فَوۡقَ اَیۡدِیۡہِمۡ (الفتح:11)

**అనువాదం:** నీతో విధేయతా ప్రతిజ్ఞ చేయువారు నిశ్చయముగా అల్లాహ్‌తోనూ విధేయతా ప్రతిజ్ఞ చేయుదురు. వారి చేతిపై అల్లాహ్ చెయ్యి ఉన్నది. (ఫతహ్ :11)

**హుజూర్ (స) పని దేవుని పని.**

وَمَا رَمَیۡتَ اِذۡ رَمَیۡتَ وَلٰکِنَّ اللّٰہَ رَمٰی ۚ وَلِیُبۡلِیَ الۡمُؤۡمِنِیۡنَ مِنۡہُ بَلَآءً حَسَنًا ؕ اِنَّ اللّٰہَ سَمِیۡعٌ عَلِیۡمٌ (انفال:18)

**అనువాదం:** (ఓ ముహమ్మద్) నీవు (వారివైపు రాళ్ళు) రువ్వినప్పుడు నువ్వు రువ్వలేదు, రువ్వినది అల్లాహ్. విశ్వాసులను అతడు ఒక మంచి పరీక్షలో పడవేయ వలెయునని ఇలా చేసెను. నిశ్చయముగా అల్లాహ్ సర్వ శ్రావణ సమర్థుడు. (అన్‌ఫాల్ :18).

**హుజూర్ (స) పట్ల చూపే విధేయత అల్లాహ్ విధేయత అగును.**

مَنۡ یُّطِعِ الرَّسُوۡلَ فَقَدۡ اَطَاعَ اللّٰہَ ۚ وَمَنۡ تَوَلّٰی فَمَاۤ اَرۡسَلۡنٰکَ عَلَیۡہِمۡ حَفِیۡظًا

**అనువాదం:** ఈ ప్రవక్తకు విధేయుడైన వాడు అల్లాహ్‌కు విధేయుడగును. కాదని తిరిగి పోయిన వారిని అదుపులో నుంచుటకు నిన్ను మేము పంపలేదు. (నిసా:81)

**హుజూర్ (స) స్థాయి ఖాబే ఖౌసైన్.**

فَکَانَ قَابَ قَوۡسَیۡنِ اَوۡ اَدۡنٰی (النجم:10)

**అనువాదం:** కనుక అతడు రెండు విల్లుల బాణము వలె అయిపోయెను. లేదా దాని కంటే చాలా దగ్గరయ్యేను. (నజ్‌మ్:10)

**హుజూర్ (స) ఉనికియంతము కాంతిమయం.**

یٰۤاَیُّہَا النَّاسُ قَدۡ جَآءَکُمۡ بُرۡہَانٌ مِّنۡ رَّبِّکُمۡ وَاَنۡزَلۡنَاۤ اِلَیۡکُمۡ نُوۡرًا مُّبِیۡنًا

**అనువాదం:** ఓ ప్రజలారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు ఒక గొప్ప నిదర్శనము వచ్చియున్నది. మేము మీకు ఒక ప్రకాశింపజేయు కాంతిని అందించాము. (నిసా:175)

**హుజూర్ (స) కాంతి వంతమైన గ్రంథము అనుగ్రహించబడింది.**

یٰۤاَہۡلَ الۡکِتٰبِ قَدۡ جَآءَکُمۡ رَسُوۡلُنَا یُبَیِّنُ لَکُمۡ کَثِیۡرًا مِّمَّا کُنۡتُمۡ تُخۡفُوۡنَ مِنَ الۡکِتٰبِ وَیَعۡفُوۡا عَنۡ کَثِیۡرٍ ۬ؕ قَدۡ جَآءَکُمۡ مِّنَ اللّٰہِ نُوۡرٌ وَّکِتٰبٌ مُّبِیۡنٌ

**అనువాదం:** ఓ పవిత్ర గ్రంథమును అందుకొన్న ప్రజలారా! నిశ్చయముగా మా ప్రవక్త వచ్చియున్నాడు. మీరు పవిత్ర గ్రంథములోని ఏ ఆంశములను దాచుచున్నారో వాటిని అతడు స్పష్టముగా మీకు తెలియజేయుచున్నాడు. ఎన్నిటినో అతడు క్షమించుచున్నాడు. నిశ్చయముగా మీ వద్దకు అల్లాహ్ నుండి ఒక వెలుగు, ఒక కాంతి వంతమైన గ్రంథము వచ్చియున్నది. (మాయిదహ్:16)

**దైవ కాంతికి ఒక గొప్ప నిదర్శనం.**

نُوۡرٌ عَلٰی نُوۡرٍ ؕ یَہۡدِی اللّٰہُ لِنُوۡرِہٖ مَنۡ یَّشَآءُ ؕ وَیَضۡرِبُ اللّٰہُ الۡاَمۡثَالَ لِلنَّاسِ ؕ وَاللّٰہُ بِکُلِّ شَیۡءٍ عَلِیۡمٌ (النور:36)

**అనువాదం:** ఈ జోత్యి పలు జోత్యులకు మిశ్రమము.తమ జ్యోతి వైపునకు అల్లాహ్ కోరిన వారికి మార్గదర్శనము చూపును. లోకుల కొరకు అల్లాహ్ ఉదాహరణములను వివరించును. అల్లాహ్ సర్వము శాశ్వతముగా ఎరుగువాడు. (అన్నూర్:36)

## (హదీస్ వెలుగులు)

عَنۡ اَبِیۡ سَعِیۡدٍ الۡخُدۡرِیِّ رَضِیَ اللّٰہُ عَنۡہُ اَنَّ رَسُوۡلَ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ کَانَ یَعۡلِفُ الۡبَعِیۡرَ وَیُقِیۡمُ الۡبَیۡتَ وَیَخۡصِفُ النَّعۡلَ وَیَرۡقَعُ الثَّوۡبَ وَیَحۡلِبُ الشَّاۃَ وَیَأۡکُلُ مَعَ الۡخَادِمِ وَیَطۡحَنُ مَعَہٗ اِذَا أَعۡیَا وَکَانَ لَا یَمۡنَعُہُ الۡحَیَاءُ اَنۡ یَحۡمِلَ بِضَاعَتَہٗ مِنَ السُّوۡقِ اِلٰی اَہۡلِہٖ وَکَانَ یُصَافِحُ الۡغَنِیَّ وَالۡفَقِیۡرَ وَیُسَلِّمُ مُبۡتَدِیًا وَلَا یَحۡتَقِرُ مَا دُعِیَ اِلَیۡہِ وَلَوۡ اِلٰی حَشۡفِ التَّمۡرِ وَکَانَ ہَیِّنَ الۡمُؤۡنَۃِ لَیِّنَ الۡخُلُقِ کَرِیۡمَ الطَّبِیۡعَۃِ جَمِیۡلَ الۡمُعَاشَرَۃِ طَلِقَ الۡوَجۡہِ بَسَّامًا مِنۡ غَیۡرِ ضِحۡکٍ مَحۡزُوۡنًا مِنۡ غَیۡرِ عُبُوۡسَۃٍ مُتَوَاضِعًا مِنۡ غَیۡرِ مَذَلَّۃٍ جَوَّادًا مِنۡ غَیۡرِ سَرَفٍ رَقِیۡقَ الۡقَلۡبِ رَحِیۡمًا بِکُلِّ مُسۡلِمٍ لَمۡ یَتَجَشَّأۡ قَطُّ مِنۡ شَبَعٍ وَلَمۡ یَمُدَّ یَدَہٗ اِلٰی طَمَعٍ۔

**అనువాదం:** హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం (జీవితం చాలా సాధారణముగా ఉండేది. వారు (స) ఏ పనిని కూడ తక్కువగా భావించేవారు కాదు.) తమ ఒంటెకు తామే గడ్డి వేసేవారు. ఇంటి పనులు చేసిపెట్టేవారు. తమ చెప్పులను తామే సరి చేసుకునేవారు. చిరిగిన బట్టలను కుట్టుకునేవారు. మేక పాలను పితుకేవారు. సేవకులను తమతో పాటు కూర్చొబెట్టుకొని భోజనం వడ్డించేవారు. పిండి రుబ్బుతున్నప్పుడు సేవకుడు అలసిపోయినచో స్వయముగా అతనికి సహాయం అందించేవారు. బజార్ నుండి ఇంటి సామాన్లు తీసుకవచ్చు విషయంలో సిగ్గు పడేవారు కాదు. పేదలతో, ధనికులతో అందరితో చేతులు కలిపేవారు. ఇతరుల కన్న ముందే సలాంలు తెలిపేవారు. ఎవరైన కేవలం ఖర్జూర పండ్లతో విందుకు ఆహ్వానించినను దానిని తక్కువగా భావించకుండా ఆ ఆహ్వానాన్ని స్వీకరించేవారు. వారు (స) ఎంతో సానుభూతి పరులు, సున్నితత్వం గలవారు, చల్లించునట్టి మనస్థత్వం గలవారు. వారు ఉండే ప్రాంతాలు ఎంతో శుభ్రముగా ఉండేవి. ఎల్లప్పుడు చరుకుగా నడుచుకునేవారు. చిరునవ్వు ఎల్లప్పుడు వారి ముఖముపై కనిపించేది. గట్టిగా శబ్ధం వచ్చునట్లు హుజూర్ (స) నవ్వేవారు కాదు. దేవుని భయం వలన చింతించేవారు. కాని పోడి పోడి మాటలు, చిరాకు పడటం అంటూ కనిపించేవి కావు. సమభావన తత్వం గలవారు. కాని అందులో ఎలాంటి బలహీనత వంటి లోపాలు లేవు. ఎంతో ధాన గుణం గలవారు. కాని వృధా ఖర్చులు చేసేవారు కాదు. సున్నిత మనస్థత్వం, దయా,దాక్షణ్యాలు గలవారు. ప్రతి ముసల్మానుడితో మృదువుగా మాట్లాడేవారు. తేపులు వచ్చునట్లుగా కడుపు నిండా తినేవారు కాదు. ఆశతో, కోరికతో చేతులను ముందుకు చాచేవారు కాదు. సహనం, కృతజ్ఞత మరియు ఉన్నంతలో తృప్తి పడేవారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 29).

عَنۡ فَضَالَۃَ بۡنِ عُبَیۡدٍ رَضِیَ اللّٰہُ عَنۡہُ قَالَ : سَمِعَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ رَجُلًا یَدۡعُوۡ فِیۡ صَلٰوتِہٖ لَمۡ یُمَجِّدِ اللّٰہَ تَعَالٰی ، وَلَمۡ یُصَلِّ عَلَی النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ فَقَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ : عَجِلَ ہٰذَا ثُمَّ دَعَاہُ فَقَالَ لَہٗ ۔ اَوۡ لِغَیۡرِہٖ ۔ اِذَا صَلّٰی اَحَدُکُمۡ فَلۡیَبۡدَأۡ بِتَحۡمِیۡدِ رَبِّہٖ سُبۡحَانَہٗ وَالثَّنَاءِ عَلَیۡہِ ثُمَّ یُصَلِّیۡ عَلَی النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ ثُمَّ یَدۡعُوۡ بَعۡدُ بِمَا شَاءَ۔

(ابوداؤد کتاب الصلوۃ باب الدعا)

అనువాదం: హజ్రత్ ఫజాలా రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక వ్యక్తి నమాజ్‌లో దుఆ చేయుచుండగా విన్నారు. అతడు అల్లాహ్ తాలాను స్తోత్రించలేదు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపలేదు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు: అతడు చాలా తొందరపడ్డాడు. సరైన పద్దతిలో దుఆ చేయలేదు. వారు (స) ఆ వ్యక్తిని పిలిచి ఇలా అన్నారు: మీలో ఎవరైన నమాజ్‌లో దుఆ చేసినచో ముందుగా అల్లాహ్‌ను స్తోత్రించాలి. ఆపై ప్రవక్త (స)పై దురూద్ పంపాలి. ఆ తరువాత మీకు కావలసిన దుఆలు చేయాలి అని తెల్పినారు. (అబూ దావూద్)

**హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్రమైన ఆధ్యాత్మికత, విశాల దృక్పథం, గౌరవం, ఖిడియం, సత్యత, సమము, నమ్మకం, విధేయత, దైవాభిమానం వంటి ప్రత్యేకతలలో ఇతర ప్రవక్తను మించిపోయారు.**

" ప్రపంచములో అన్యారాధన, దుర్మార్గం, మానవులను పూజించడం, మానవులందరు సత్య ధర్మమును విడనాడి, సన్మార్గమును పూర్తిగా వదిలివేసి ప్రతి వర్గీయులు ఒక క్రొత్త దురాచారములను అవలంభించునట్టి సమయంలో, అరబ్‌లో చాలా ఎక్కువగా విగ్రహారాధన జరిగేది. ఫారిస్‌లో అగ్నిని పూజించువారు అధికమగు చుండెను. హిందువులలో కూడ విగ్రహారాధనయే గాకుండా కొన్ని వందల రూపంలో మానవ పూజలు వ్యాప్తిచెందాయి. అటు వంటి సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినారు. ఆ రోజులలోనే ఎన్నో కర్ర బొమ్మలు, తోలు బొమ్మల రూపంలోనే రెండు పదుల సంఖ్యలో దేవుని దాసులను దేవునిగా పూజించడం జరిగింది. అవతారులను పూజించుటకు కూడ పునాదులు వేశారు. ఫాద్రి బోర్టు గారు మరియు ఆంగ్లేయ విద్యావేత్తలు ప్రకారం కూడ ఆ రోజులలో క్రైస్తవ ధర్మము కన్న మరోక ధర్మము ఎక్కువగా చెడిపోలేదు. ఫాద్రీల చెడు అలవాట్లు, చెడు మార్గమును అవలంభించడం వలన క్రైస్తవ ధర్మముపై ఒక చెడపలేని మచ్చ ఏర్పడింది. పైగా క్రైస్తవుల సిద్ధాంతాలలో ఒకటి కాదు, రెండు కాదు ఎన్నో వస్తువులు కూడ దేవుని స్థానమును పొందుచుండెను. ఒక విధముగా ఆ కాలమే ఒక మహాత్ముడైన వైద్యుని కోసం, ఒక సంఘసంస్కర్త కోసం ఎదురు చూచుచుండెను. దేవుని సంపూర్ణ మార్గదర్శపు ఆవశ్యకత చాలా అధికముగా ఉండెను. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అలాంటి మార్గభ్రష్టుత్వ కాలంలో అవతరించడం, అవతరించిన తరువాత వారందరిని ఏకేశ్వర ఆరాధన, సత్కార్యపు కర్మలతో ప్రకాశింపజేసిరి. ఒక ప్రాథమిక దుర్మార్గముగా భావించబడు మానవ పూజను కూకటి వ్రేళ్లతో అంతమొందించినారు. ఇది కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమైన అవతార పురుషులని, ప్రవక్తలందరి కన్న గొప్ప వారని నిరూపిస్తుంది." (బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 112-113, అనుబంధము సంఖ్య 10)

**మానవ విశిష్టతలన్నింటిలో ఎక్కువగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంయే సత్కరించబడ్డారు.**

"హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్రమైన ఆధ్యాత్మికత, విశాల దృక్పథం, గౌరవం, ఖిడియం, సత్యత, సమము, నమ్మకం, విధేయత, దైవాభిమానం వంటి ప్రత్యేకతలలో ఇతర ప్రవక్తను మించిపోయారు. అందరి కన్న గొప్పవారిగా, ఉన్నత స్థాయి వారిగా, పరిపూర్ణుడుగా, అధిరోహితుడిగా, పవిత్రుడిగా, పరిశుద్ధిడిగా ఉన్నందునే వైభవోపేతుడైన అల్లాహ్ వారి(స)ని పరిపూర్ణ విశిష్టతల పరిమళంతో అందరి కన్న ఎక్కువగా పరిమళింప జేసాడు." మానవునిలో ఉన్నటు వంటి విశిష్టతలన్నింటిలో అందరికన్న ఎక్కువగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్కరించబడ్డారు. ఆ పరిమళం వారిలో జన్మించినది. " ప్రారంభికులలో, చివరి వారిలో అందరికన్న ఎక్కువ విశాల దృక్పథం కల్గినట్టి, పవిత్రమైనట్టి, అమాయకత్వపు, ప్రకాశవంత మైనట్టి, ప్రియమైనట్టి, వారి (స) మనస్సు, మేథస్సు గతంలో, ఇకపై ఎవరిపై అవతరించనట్టి భారమైన, సంపూర్ణమైన, ఘనత గలదైన, నిండుదైనట్టి దైవవాణి అవతరించుటకు, దేవుని గుణగణాలను ప్రదర్శించుటకు ఒక ప్రకాశవంతమైన, ప్రతి భింభించునట్టి విశాల అద్దం వలే స్థిరపడ్డాయి. " అనగా దాని పరిపూర్ణ స్థాయికి చేరునట్టి ఎంతో గొప్ప దైవవాణి అవతరించినది. అది అత్యున్నత స్థాయికి చేరుకున్నది. అది పరిపూర్ణమైనది, సంపూర్ణమైనది. తద్వారా దేవుని పరిపూర్ణమైన లక్షణాలను ప్రదర్శించుటకు అనుగుణముగా ఉండును. వారు (అ) ఇలా తెల్పినారు. వాటిని చూపించుటకు వారు ఒక అద్దమును పోలి యున్నారు. వారిపై అంతటి ఘనత గల దైవవాణి అవతరించినది. ఆ తరువాత ఆ దైవవాణి వారి(స) నుండి ప్రతి భింభిస్తూ ప్రపంచ మంతట వ్యాపించింది. మరల వారిట్లనిరి. "ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్‌ఆన్ తన వేగవంతమైన, ప్రకాశవంతమైన కిరణాల ద్వారా ఇతర పుటల తేజస్సును అంతమొందించు నట్టి మహత్యములను తనలో కల్గి యున్నది. అందులో పేర్కొనబడిన సత్యమును మించి, మరేలాంటి సత్యమును కూడ ఏ విజ్ఞునుడు చూపలేదు. అందులో పేర్కొనబడిన వివేక భరితమైన ఆధారమును మించి మరెలాంటి ఆధారమును ఏ వివేకవంతుడు చూపలేదు." అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినటు వంటి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అన్ని విషయాలు పొందు పర్చబడ్డాయి. " కొన్ని లక్షల మంది హృదయాలపై ఎంతో గట్టి ప్రభావంను పవిత్ర ఖుర్‌ఆన్ చూపినట్లుగా మరే ఉపన్యాసం కూడ చూపలేదు." పవిత్ర ఖుర్‌ఆన్‌ను అర్థం చేసుకొనువారే ఈ విషయాలను గ్రహిస్తారు. "ఆ గ్రంథము నిస్సందేహంగా దేవుని పరిపూర్ణ లక్షణాలను ఎంతో నిజాయితిగా, సత్యవంతముగా ప్రదర్శించునట్టి అతి పరిశుభ్రమైనటు వంటి అద్దం వంటింది. విజ్ఞతతో కూడిన ఉన్నత స్థాయిలను అధిరోహించాలని కోరుకునే బాటసారులకు కావలసినవన్నియు ఆ గ్రంథములో లభించును."**(సుర్మా చష్మా ఆర్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 71-72, అనుబంధము).**

" మిమ్ములను మీరే సకల లోకాల సంరక్షకుడికి అంకితం చేసుకొనుడు. అనగా అతనిలో లీనమైపొమ్ము. ఏ విధముగానైతే అతడు సకల లోకాల సంరక్షకుడో అదే విధముగా మీరు కూడ సకల లోకాల సేవకులుగా తీర్చుదిద్దుకొనుము. ఎల్లప్పుడు అతని వాడవై, అతని మార్గంలోనే ఉండుము. అందుకే నేను నా సర్వస్వమును మరియు నాకున్న ప్రతిదానిని అల్లాహ్‌కే అంకితం చేశాను. నాకంటూ ఇప్పుడు ఏమియు లేదు, నా వద్ద ఉన్నవన్నియు కూడ అతనివే." **(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 160-165).**

**ఈ భూమండలంపై కేవలం ఆ ఒక్క సంపూర్ణ ప్రవక్త భవిష్యవాణులు పూర్తిగావడం, దుఆలు ఆమోదించబడడం, ఇతర మహిమలు బహిర్గతం కావడం, వంటి విషయాలు నేటి వారి సమాజంలో వారి సత్య ప్రియుల ద్వారా నదివలే ప్రవహిస్తూనే ఉన్నాయి.**

" హజ్రత్ సయ్యదినా వ సయ్యదుల్ వరా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నవూజ్ బిల్లాహ్ ఎలాంటి భవిష్యవాణి, మహత్యములు బహిర్గతం కాలేదని వాదించే ఫాద్రీలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?. నేను నిజము చెబుతున్నాను. ఈ భూమండలంపై కేవలం ఆ ఒక్క సంపూర్ణ ప్రవక్త భవిష్యవాణులు పూర్తిగావడం, దుఆలు ఆమోదించబడడం, ఇతర మహిమలు బహిర్గతం కావడం, వంటి విషయాలు నేటి వారి సమాజంలో వారి సత్య ప్రియుల ద్వారా నదివలే ప్రవహిస్తూనే ఉన్నాయి. ఇస్లాం ధర్మములా గాకుండా ఇలాంటి ప్రత్యేకతలు విశిష్టతలను తనలో కల్గినటువంటి మరో ధర్మము ఎక్కడ గలదు?. ఇస్లాం శుభములతో, సంకేతాలతో పోరాడు వారు ఎక్కడ? ఏ దేశంలో ఉన్నారు." **(అర్బయీన్ సంఖ్య1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 346).**

నేడు ప్రపంచం జీవన మనుగడను కొనసాగించుటకు ఇస్లాం బోధనల ఆవశ్యకతయే చాలా ముఖ్యం.

---

ప్రపంచానికి ఇస్లాం అందమైన బోధనలను పరిచయం చేయుటకు అహ్మదీయులు తమ వ్యక్తిత్వంను ప్రదర్శించవలసిన అవసరం ఎంతైన ఉన్నది.

---

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవిన విధానాల ద్వారా ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనల వివరాలు ప్రపంచానికి తెలియజేయాలి.

---

అహ్మదియ్య జమాఅత్ సభ్యులు హుజూర్ (స) జీవిత విధానమును అనుసరిస్తూ ప్రపంచానికి ఇస్లాం యొక్క వాస్తవ ముఖచిత్రమును చూపించుటకు ప్రయత్నించాలి.

---

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అసాధారణమైన ఉత్తమ గుణగణాలు, దైవ ప్రార్థనలు, సామూహిక నమాజ్‌ల క్రమబద్ధత, దేవునిపై నమ్మకం, విధేయత, ఉపకార స్వభావం, కృతజ్ఞత భావం, న్యాసత్వం, వాగ్దానాల చెల్లింపు, మధ్యస్తం మరియు హుజూర్ (స) సౌందర్యమును గూర్చిన మనోహరమైన సంభాషణలు.

---

ఆ సంపూర్ణ మానవుని సమాజంలో చేరినందున అల్లాహ్ తాలా మనందరికి సమాజపు హక్కులను చెల్లించు భాగ్యమును, ఆ సౌందర్యవంతమైన, ప్రకాశవంతమైన ముఖమును ప్రపంచం ముందుకు తీసుకవచ్చి ప్రపంచంలో ఉన్నటు వంటి అంధాకారాన్ని దూరం చేయుభాగ్యమును అల్లాహ్ తాలా మనందరికి కల్పించుగాకా!, అల్లాహ్ తలా ఇందుకు శక్తినిచ్చు గాకా! ఆమీన్.

---

44వ వార్షిక బహిరంగ సభ జమాఅత్ అహ్మదియ్య జర్మని. నిర్వాహణ తేది: 5,6,7 జులై 2019.

వేధిక: కారల్ సర్వే. వార్షిక బహిరంగ ముగింపు సమావేశంలో సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రసంగించినటు వంటి విశ్వాసభరిత ప్రసంగం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ముస్లిమేతర ప్రపంచము, ప్రాశ్చాత్య దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ముసల్మానుల విషయంలో భయాందోళనలను కల్గిఉన్నాయి. ఆయా దేశాలకు ఇస్లాం బోధనలను గూర్చిన అవగాహన తక్కువగా ఉండడం వలన ఈ భయాందోళనల తీవ్రత అధికముగా ఉన్నది. ఇవియే గాకుండా కొందరు ముసల్మానులు ఇస్లాం పేరుతో విధ్వంసంను సృష్టించడం, ఉగ్రవాదాన్ని కొనసాగించడం, చట్టాలను తమ చేతిలోకి తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడడం వలన ఇస్లాం ఉగ్రవాద ధర్మము అనే విషయం వారి మనస్సులో బలంగా నాటుకుంది. నేడు ఇస్లాం బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయడం మరియు ఇస్లాం బోధనల పట్ల గల చెడు అభిప్రాయాన్ని దూరం చేయడం వంటి బాధ్యతను అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడైన మసీహ్ మౌవూద్ జమాఅత్‌కు అప్పగించాడు. కావున ఈ బాధ్యతను నెరవేర్చుటకు అహ్మదీయులలో ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో తప్పకుండా ప్రయత్నించాలి. ప్రపంచీకులు ప్రెస్ & మీడియా ప్రసారాలు చేయు కథనాలను ఆలకించి వారు అనగా ప్రెస్ & మీడియా ప్రసారం చేయునదే నూటికి నూరు శాతం నిజమని భావిస్తున్నారు. ప్రపంచములో ఉన్నటు వంటి జనాభాలో అధికులకు ధర్మము పట్ల ఎలాంటి ఆసక్తి లేదు. కావున ఇలాంటి పరిస్థితులలో ఎంతో కఠోరమైన శ్రమతో, నిరంతరము ప్రయత్నిస్తూనే ఇస్లాం యొక్క అందమైన బోధనలను ప్రపంచానికి తెలియజేయడం వాస్తవానికి ఒక గొప్ప చాలెంజ్ వంటిది. ముస్లిముల బోధనల వలనే ముస్లింలు ఇలా వ్యవహరిస్తున్నారని, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆచరణల వలనే ముసల్మానుల నడవడిక ఇలా ఉన్నదని సాధారణ ముస్లిమేతరులు భావిస్తున్నారు.

కావున ముందుగా నేను తెల్పినట్లు ఆ చెడు ప్రభావాన్ని దూరం చేయడం కోసం, ప్రపంచానికి ఇస్లాం యొక్క అందమైన బోధనలు తెలియజేయడం కోసం ప్రతి అహ్మదీయుడు తన కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిన అవసరం ఎంతైన గలదు. ఇస్లాం స్వచ్ఛమైన బోధనలు ఎలా ఉన్నాయి?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ ఎలా ఉండేది?. అనే విషయాన్ని ప్రపంచానికి తమ వాక్కులు, ఆచరణల

ద్వారా తప్పక తెలియజేయాలి. అల్లాహ్ తాలా ఈ ప్రపంచములో మానవులను పుట్టించుటలో గల ఆంతర్యమేమనగా వారు దేవుని ఆరాధనల హక్కులను చెల్లించాలి మరియు అతని దాసుల హక్కులను చెల్లించాలి. దేవుని హక్కులను చెల్లించువారు తప్పకుండా అతని దాసుల హక్కులను చెల్లించస్తారు. దాసుల హక్కులను చెల్లించు విషయంలో అల్లాహ్ తాలా మన ప్రియతమ, అభిమాన ప్రవక్త మరియు ఆదర్శవాది మరియు సంపూర్ణ మానవుడి జీవన విధానాన్ని మన ముందు ఉదాహరణగా నిలిపారు. ఆపై ఈ సంపూర్ణ ఆదర్శమే మీకు మార్గదర్శకమని, దానిని అనుసరించుమని ఈ ముస్లిం సమాజీకులకు చెందిన వారమని వాగ్దానం చేయువారికి తెలియజేశాడు. ఆ ఆదర్శవంతమైన జీవితం యొక్క అన్ని విధానాలను అనుసరించుటకు ప్రయత్నించుము. ఆపై స్వచ్ఛమైన ఇస్లాం ధర్మము ఇదే నని ప్రపంచానికి చాటి చెప్పుము. అంతేగాని కొందరు ఉగ్రవాదులు ఇస్లాం పేరుతో ప్రవేశ పెట్టుచున్న నడవడికను ప్రాశ్చాత్య మీడియా ఎక్కువ చేసి చూపుతున్నది, అవి ఇస్లాం బోధనలు కావు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మన ముందు ఎన్నో అందమైన ఉదాహరణలను వదలి వెళ్ళారు. వాటిలో కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. తద్వారా మనం కూడ ఆయా ఉదాహరణల ద్వారా మనలను మనమే పరీక్షించుకోవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిన ఉత్తమ సుగుణాల వెలుగులో మనం మన జీవితంను పరీక్షించు కోవచ్చును. హుజూర్ (స) మనకు మార్గ దర్శనం చేసిన ఇస్లామీయ బోధనల వెలుగులో మనం మనలను పరీక్షించుకొని చూసుకోవాలి. హుజూర్ (స) అనుచరించిన విధానాలకు అనుగుణముగా మనం కూడ అనుసరించుటకు ప్రయత్నించాలి. మనం ఆ విధానాలకు అనుగుణముగా మన జీవితాలను మలుచుకున్నప్పుడే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు ఇవి అని, నేటి ప్రాపంచిక జీవనానికి ఈ బోధనలే అవసరమని, ఆ బోధనలే ఈ ఇస్లాం బోధనలని మనం ప్రపంచానికి తెలియజేయగలము. అల్లాహ్ తాలా మానవ జీవిత ఉద్దేశము దైవరాధనగానే పేర్కొన్నాడు. అలా అని మన ప్రియతమ నాయకుడు, ఆదర్శమూర్తి కేవలం మనతో అల్లాహ్ నాతో మీ జీవిత పరమార్థం దైవారాధనయే అని తెల్పినాడు కావున మీరు ఆరాధనలు చేయండి, మీ జీవిత లక్ష్యాన్ని సాధించుకోండి అని విశ్వాసులకు ఆరాధనల పట్ల ఆసక్తిని కల్పించడమే గాకుండా స్వయముగా హుజూర్ (స) తమ ఆరాధనల ప్రామాణికతను స్థిరపరుస్తూ మన ముందు ప్రవేశపెట్టారు. ఆ ఆరాధనలు స్వీకరించబడ్డాయి అనే బిరుధును కూడ అల్లాహ్ తాలా మనకు తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:

అల్లజీ యరాక హీన లఖూము. వతఖల్లుబక ఫి స్సాజిదీన్ (అష్షురహ్: 219-220)

అనగా నీవు నిలిచి ఉన్నప్పుడు మరియు మోకరిల్లువారితో మోకరిల్లినప్పుడు నీ ఆవేదనను చూడడం జరుగుతుంది.

ఇది హుజూర్ (స) ఆరాధనల, మోకరిల్లు స్థితుల ప్రామాణికము. ఎంతగా ఆవేదనకు లోనయ్యారనగా చివరికి అల్లాహ్ తాలా తన ప్రేమ పూర్వక చూపును దాల్చుతూ హుజూర్ (స) ఆరాధనలు, ఆవేదనలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఈ ఆవేదన ఎవరి కొరకు? ఎందు కొరకు?. ఈ ఆవేదన ఈ దుఆలు కేవలం తమ సమాజం కొరకు మాత్రమే. ఈ ఆవేదన ఈ దుఆలు మానవ జాతి కొరకు, ఈ ఆవేదన ఈ దుఆలు ప్రజలు తమ జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకోవడం కోసం. మొత్తానికి అల్లాహ్ తాలా నుండి దూరమున్న వారి కొరకు. ఎందుకనగా దూరమనేది అల్లాహ్ తాలా కోపానికి కారణం చేస్తుంది. అందుకోసమే హుజూర్ (స) ఆవేదనను చూసి అల్లాహ్ తాలా హుజూర్ (స)తో లఅల్లక బాఖిఉన్ నఫ్సక అల్లా యకూనూ మోమినీన్ (అష్షురహ్: 4) అని హెచ్చరించెను. అనగా ప్రజలు ఎందుకు విశ్వసించడం లేదు అని నీవు నీ ప్రాణాలను నాశనం చేసుకుందువా?. అవిశ్వాసులు ఎందుకు విశ్వసించడం లేదని, ఎందుకు దేవున్ని విశ్వసించి వారి ఇహపరలోకాలను చక్కదిద్దుకోవడం లేదని నీ మనస్సు కలవర పడుతుంది. కావున మనకు హుజూర్ (స) ఆరాధనల ప్రామాణికము తెలిసినప్పుడు. మానవ జాతిని వినాశనం నుండి కాపాడుటకు హుజూర్ (స) హృదయం ఎంతగా తల్లడిల్లుతుందో ఆ విషయం కూడ మనకు ఇక్కడ తెలియజేస్తుంది. హుజూర్ (స) హృదయఘోషన కూడ మనకు అర్థమవుతుంది. మానవ జాతి శ్రేయస్సు కొరకు ఇంతటి బాధను కల్గియున్న వ్యక్తి ఏనాడైన దౌర్జన్యము చేయగలడా?. నిశ్చయముగా చేయలేడు. హుజూర్ (స) దైవారాధనలలోను, అతని ప్రాణుల సేవలోను, వారి శ్రేయస్సు కోసం పరితపిస్తూ తమ జీవితపు ఒక్కొక్క క్షణాన్ని జీవించారు. హుజూర్ (స) ప్రార్థన ప్రామాణికమును, స్థితిని చూచు భాగ్యము కొందరు అనుచరులకు లభించింది. ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ సల్పుచుండగా చూశాను. ఆ సమయంలో హుజూర్ (స) పడుతున్న ప్రాధేయత వలన హుజూర్ (స) చాతిలో నుండి విసురు రాయి తిరిగిన శబ్దం వలె శబ్దం వినిపించసాగెను. (సునన్ అబూ దావూద్, కితాబుస్సలాత్, బాబ్ అల్ బకాఇ ఫి స్వలాత్ హదీస్ 904)

ఈ దుఆలు ఎందుకు?. ఈ దుఆలు అల్లాహ్ తాలా రక్షణలో ఉండటం కోసం. ఈ దుఆలు ముస్లిం సమాజం కోసం చేయడం జరిగింది. ఈ దుఆలు మానవ సమాజాన్ని వినాశనం నుండి కాపాడుటకు చేయబడినవి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన దుఆల ఫలితముగానే ఆకాలంలో ఒక విప్లవాత్మక ఘటన చోటు చేసుకుంది. శతబ్దాలుగా నిర్జీవముగా పడి ఉన్నటువంటి వారు అల్లాహ్ తాలా స్వచ్ఛమైన భక్తులుగా మారిపోయారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదం పొందిన ఫలితముగానే నేటి కాలంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియశిష్యుడిగా ఒకరు నేటి కలియుగంలో ఇస్లాంను మరల సజీవం చేయుటకు అవతరించబడ్డారు. కావున నేడు తమ ఆరాధనల ప్రామాణికమును ఉన్నత స్థాయికి చేర్చుకోవలసిన బాధ్యత మన అహ్మదీయులపైనే గలదు. అల్లాహ్ తాలా ఆస్థానంలో ఆ ఆదర్శతను అనుసరించుటకు ప్రయత్నిస్తూ కేవలం తమ స్వప్రయోజనాలను పూర్తి చేసుకోవడం కోసమే గాకుండా అల్లాహ్ తాలా అధికారము ఈ భూమండలంపై కొనసాగునట్లుగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము ప్రపంచములో ఎగరవేయునట్లుగా మోకరిల్లుము. తమను తాము అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన దాసుడిగా మార్చుకొంటూ, మానవ సమాజాన్ని తమ సృష్టికర్తకు సమీపంనకు తీసుక రావడం కొరకు, ప్రపంచాన్ని వినాశం నుండి కాపాడుటకు ప్రయత్నించవలెను.

ఫర్జ్ నమాజ్‌లను సామూహికముగా సలుపుట కొరకు ఆc

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా కృషి చేసేవారో మనకు ఒక సంఘటణ ద్వారా పూర్తి స్థాయిలో అర్థమవుతుంది. ఆ ఘటణ ఇలా గలదు: ఉహద్ యుద్ధంలో సాయంత్రం వేళ లోహపు కవచపు అంచులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చెంపలో విరిగినప్పుడు హుజూర్ (స) రక్తం చాలా ఎక్కువగా కారిపోయింది. మరోవైపు హుజూర్ (స) గాయాల వలన శక్తిని కోల్పోయారు. ఇవియే గాకుండా 70 మంది అనుచరులు వీరమరణం పొందడం అన్ని గాయాల కన్న ఎక్కువగా బాధించింది. ఆయినా కూడ తెల్లవారు జామున అజాన్ పిలుపు వినగానే ఫజర్ నమాజ్ కొరకు సాధారణ రోజులలో వెళ్ళినట్లుగానే వెళ్ళారు. (ఉస్వాయే ఇన్సానే కామిల్ పుట 84)

హుజూర్ (స) గారి ఈ నడవడికయే అనుచరులో కూడ వారి ప్రార్థనల ప్రామాణికమును మేరుగు పడునట్లు దోహదపడింది.

కావున నేడు మనలో ప్రతి ఒక్కరు తమ తమ స్థితులను పరీక్షించుకోవాలి. ఒకవైపు మనం నేటి కాలంలో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ద్వారనే ఇస్లాం యొక్క పునర్వైభవము సాధ్యమని , మా ద్వారానే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలు మరల వెలుగులోకి వస్తాయని నినాదిస్తున్నాము. ఇలాంటి వేళలో మన ప్రార్థనలు, మన సామూహిక నమాజ్‌ల ప్రామాణికములు అందుకు అనుగుణమైన ప్రామాణికానికి సమీపంలోనైన ఉన్నాయా?అని చూసుకోవాలి. కొద్ది పాటి బాధకే మనం మస్జిద్‌కు రాకుండా సాకులు అన్వేషిస్తుంటాము. ఉదయం వేళ రెండు తుమ్ములు తుమ్మగానే ఈ రోజు ఆరోగ్యం బాగుగా లేదు, ఇంట్లోనే నమాజ్ చదువుకుందాము అని ఆలోచిస్తుంటారు. ప్రయుత్నించి నప్పుడే అలసత్వములు దూరమవుతాయి. కావున మనం కూడ మన ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచుకొనుటకు ప్రయత్నించాలి. ఈ దుఆల వలనే నేటి కాలంలో ఈ ప్రపంచంలో ఒక విప్లవాన్ని సృష్టించగలము. దుఆలు లేకుండా మనం ప్రచార కార్యక్రమాలను నిర్వహించినను అవి ఎలాంటి ఫలితాలను ఇవ్వవు. కావున ఒకవేళ మనం ప్రపంచానికి స్వచ్ఛమైన ఇస్లాంను పరిచయం చేయాలని భావించినచో అన్నిటి కన్న ముందుగా ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఆం హ (జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధానాన్ని అనుసరిస్తూ ఏ విధముగా వారు తమ ప్రామాణికాన్ని స్థిరపర్చు కున్నారో ఆ ప్రామాణికాన్ని చేరుకొనుటకు మనం ప్రయత్నించాలి. ఆ ప్రామాణికాన్ని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు: " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఖుర్ఆన్ మజీద్ ముందుగా వారి స్థితిని గూర్చి యఅకులూన కమా తఅకులుల్ అన్ఆమ్ (ముహమ్మద్:13) అని పేర్కొన్నది. అనగా వారు జంతువుల వలే తినేవారు. ఇది వారి అవిశ్వాస కాలపు స్థితి. ఆ తరువాత ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర ప్రభావం వలన వారిలో వచ్చిన మార్పును గూర్చి మరల పవిత్ర ఖుర్ఆన్ యబీతూన లి రబ్బిహీం సుజ్జదన్ వ ఖియామా (ఫుర్ఖాన్: 65) అనగా వారు తమ దేవుని సన్నిధిలో మోకరిల్లుతూ, నిలబడుతూ రాత్రులను గడుపు చుండేవారు." (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 145).

ఈ స్థితినే మనం కూడ మనలో కల్పించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అంతేగాని ఫజర్ నమాజ్‌లో ఎలాంటి అలసత్వంను ప్రదర్శించకూడదు. హ(జత్ అలీ రజియల్లాహ్ అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి క్షణాలలో ఉన్నప్పుడు కూడ ఒకవైపు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నప్పటికి హుజూర్ (స) ఇచ్చిన చివరి వసియ్యత్ సందేశమేమనగా, నమాజ్ మరియు బానిసల హక్కులను చెల్లించుము. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ వసాయ, బాబ్ వ హల్ ఔసి రసూలుల్లాహ్, హదీస్ 2698).


అల్లాహ్ తాఆ ఆరాధనల హక్కులను, అతని ప్రాణుల హక్కులను చెల్లించు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రామాణికము ఇది. ఈ చివరి వసియ్యత్‌ను ప్రతి విశ్వాసి ఎల్లప్పుడు తమ దృష్టియందు ఉంచుకోవలెను. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడంలో దాగి ఉన్న మన లక్ష్యము కూడ ఇదే. ఈ లక్ష్యమును మనము ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. అంతేగాని నిర్లక్ష్యం వహిస్తూ, ప్రాపంచికతలో లీనమై తమ జీవిత లక్ష్యమును ఎన్నడు కూడ మరిచిపో కూడదు.

మరల దేవునిపై ఉండాల్సిన నమ్మకం. ఈ ఆంశంలో కూడ హుజూర్ (స) ఆదర్శము ఎంతో ఉన్నత స్థాయిలో గలదు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు. వతవక్కల్ అలల్లాహి వకఫా బిల్లాహి వకీలా (నిసా: 82) అనగా అల్లాహ్‌ను నమ్ముకొనుము. అల్లాహ్‌యే అన్ని ంటికి సరిపోవును. కావున హుజూర్ (స) జీవితంలోని అన్ని సందర్భాలలో మనకు ఈ నమ్మకం కనిపిస్తుంది. చివరికి ప్రాణాలు వీడుతున్న సమయంలో కూడ హుజూర్ (స) కు అల్లాహ్ తాలాపై గల నమ్మకంను గూర్చియే చింతన ఉండేది. పొరపాటున కూడ అల్లాహ్ తాలాపై ఉన్నటు వంటి నమ్మకంలో కొద్ది పాటు అనుమానం కూడ ఉ ండని స్థితిలో అల్లాహ్ సన్నిధికి చేరుకోవాలని తాపత్రయపడేవారు. ఈ క్రమంలోనే హ(జత్ ఆయిషా రజియల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. నా వద్ద హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏడు లేదా ఎనమిది దీనారులను భద్రపర్చడం జరిగింది. చివరి అనారోగ్య క్షణాలలో హుజూర్ (స) ఇలా అన్నారు: అయిషా రజి ! నీ వద్ద ఉన్నటు వంటి బంగారాన్ని ఏం చేశావు? అని అడిగారు. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! అది నా వద్దనే ఉన్నది అని సమాధానమిచ్చాను. అప్పుడు హుజూర్ (స) మరల ఇలా అన్నారు: ఆయిషా రజి! దానిని ధానము చేయుము. కాని హ(జత్ ఆయిషా రజి ఏదో పనిలో లీనమై ఆ విషయాన్ని మర్చిపోయారు. కొద్ది సేపటి తరువాత హుజూర్ (స)కు మరల స్పృహ వచ్చాకా ధానము చేశావా? అని అడిగారు. అందుకు హ(జత్ ఆయిషా రజి ఇంకా ఇవ్వలేదు అని సమాధానమిచ్చారు. హుజూర్ (స) ఆ బంగారాన్ని ఇప్పుడే తీసుకరమ్ము అని హ(జత్ ఆయిషా (రజి)ను ఇంటికి పంపించారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ దీనారులను తెప్పించి వాటిని తమ చేతులతో లెక్కించి ఇలా అన్నారు: ఒకవేళ అల్లాహ్‌ను కలుసుకున్న సమయంలో, ఈ ప్రపంచము నుండి వెళ్ళు చున్న సమయంలో నా వద్ద ఈ దీనారులు ఉన్నచో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు అతని దేవుని మీద నమ్మకము ఉన్నదని ఎలా చెప్పగలను. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దీనారులను ధానము చేశారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 183, జికర్ దననీరుల్లతి ఖస్ముహా రసూలుల్లాహ్ (స) ఫీ మరజల్లజి మాత ఫీహి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

కాని అనుచరులకు మాత్రం హుజూర్ (స) ఇలా ఉపదేశించారు: నేను అల్లాహ్ తాలా యొక్క ప్రవక్తను, అతని ప్రియనేస్తాన్ని. నాతో

| హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాక్యములు | **నన్ను పంపిన అల్లాహ్ ప్రమాణముగా, అతనితో అసత్యమును అంటగట్టుట శాపగ్రహీతుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్‌గా చేసి పంపెను.** |
| --- | --- |

**దుఆ ఆశించువారు: దర్గా ,**
**జమాఅత్ అహ్మదియ్యా విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**



అతడు ఇలా వ్యవహరించును. అల్లాహ్ తాలాపై మీరు కూడ నమ్మకాన్ని కల్గి ఉండండి. కాని మీ పిల్లలను యాచకుల స్థితి నుండి, సమస్యల నుండి కాపాడుటకు ఒకవేళ మీ వద్ద ఆస్తులు ఉన్నచో, నగదు ఉన్నచో వాటిని వారి కొరకు వదలి పెట్టుము. కేవలం 1/3 శాతం మాత్రమునే వసియ్యత్ చేయుటకు అనుమతినిచ్చారు. (సహి బుఖారి, కితాబుల్ వసాయ, బాబ్ అన్ యత్రుకూ వరసతు అఘ్నియాఅ ఖైరుమిన్ అన్ యక్ఫూఫూ న్నాస, హదీస్ 2742).

అందుకోసమే అల్లాహ్ తాలా కూడ పవిత్ర ఖుర్అన్‌లో ఆస్తి పంపకాలను గూర్చి చాలా వివరముగా ఆదేశాలు ఇచ్చాడు. హుజూర్ (స) మరల ఇలా తెల్పినారు: ఆదమ్ కుమారుల హృదయపు ప్రతి కోణలో ఒక శిఖరాన్ని పోలిన ఆకాంక్ష ఉంటుంది. ప్రతి మానవుని హృదయంలో ఒక ఆకాంక్ష ఉంటుంది. కోరికలతో కూడిన ఒక దిబ్బ ఉంటుంది. ఎవరి హృదయం ఆ ఆకాంక్షలను అనుసరిస్తుందో అల్లాహ్ తాలా అట్టి వారిని పట్టించుకోడు. ఏ ఆకాంక్ష అతని వినశనానికి కారణమవుతుందో ఎవరికి తెలియదు. అందుకే ఎవరైతే అల్లాహ్ తాలాను నమ్ముకుంటారో వారిని అల్లాహ్ తాలా అన్ని రకాల ఆకాంక్షల నుండి కాపాడుతాడు.

( సునన్ ఇబ్నే మాజా, కితాబు జ్జహద్, బాబ్ తవక్కుల్ వల్ యఖీన్, హదీస్ 4164).

మొత్తానికి ఇస్లాం ధర్మము ప్రాపంచిక కార్యకలాపాలను నిర్వహించు కొనుటకు కూడ అనుమతి నిస్తుంది. కాని రాత్రింభవళ్ళు ఆస్తులను కూడ బెట్టుకొను పనిలో నిమగ్నమవడానికి మాత్రం అనుమతించడం లేదు. ప్రాథమికముగా ఇస్లాం ధర్మము మనకు అల్లాహ్ తాలాను ఆరాధించమని, అతనిపై నమ్మకాన్ని కల్గి ఉండమని బోధిస్తుంది. ఈ నమ్మకం ఉన్నప్పుడే మానవుడు ప్రాపంచిక సమస్యల నుండి కూడ కాపాడబడుతాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజానికి అల్లాహ్ పై నమ్మకాన్ని ఏర్పర్చుకోండి అని హితబోధ చేశారు. అల్లాహ్ తాలాను నమ్ముకోవలసిన విధముగా నమ్ముకున్నచో అతడు పక్షులకు సంపద సమకూర్చినట్లుగా అనగా ఉదయం వేళ ఖాళీ కడుపుతో వెళ్ళిన పక్షులు రాత్రి వేళ కడుపు నింపుకొని వచ్చునట్లుగా మీకు కూడ సంపదను సమకూర్చును. (సునన్ ఇబ్నే మాజా, కితాబుజ్జహద్, బాబ్ తవక్కల్ వల్ యఖీన్, హదీస్ 4164).

కావున సంపద అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే లభిస్తుంది అనే భావన ఎల్లప్పుడు మన దృష్టిలో ఉండాలి. సంపదను పొందాలనే ఆలోచనలలో మనం మన ప్రార్థనలను వదిలివేయకూడదు. పనులు తప్పకుండా చేయాలి. కాని నమ్మకం మాత్రం దేవునిపైనే ఉండాలి. అందుకోసమే పని కోసం నమాజ్‌లను వదలకూడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమ్మకంను గూర్చి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాము ఈ విధముగా తెల్పినారు: నిజానికి మనం హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఘట్టాలను పరిశీలించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే విధానాన్ని కల్గి ఉండేవారని, స్వచ్ఛమైన మనస్తత్వం గలవారని, దైవం కొరకు ప్రాణాలు అర్పించువారని, ప్రాణుల సహాయ సహకారాలపై ఆశలు పెంచుకోక పోవడం, కేవలం దేవునిపైనే నమ్మకాన్ని కల్గి ఉండేవారనే విషయం ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. అంతేగాకుండా దేవుని ప్రీతి, అభిష్టంలో లీనమై దైవ ఏకత్వమును ప్రచారం చేయడం వలన తనపై ఎలాంటి కష్టాలు వస్తాయి?, అవిశ్వాసుల చేతులలో ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుంది?, ఏ విధమైన దు:ఖాలను భరించవలసి ఉంటుంది? అనే విషయాలను కూడ ఏ మాత్రం పట్టించుకోలేదు. పైగా అన్ని రకాల కఠినత్వాలను, బాధలను, కష్టాలను ఓర్పుతో భరిస్తూ తన దైవం యొక్క ఆదేశాన్ని నేరవేర్చినారు. ప్రచారం చేయడానికి, ప్రసంగాలు చేయడానికి, హితబోధ చేయడానికి నిబంధనలన్నింటిని పాటించారు. భయపెట్టువారిని చూసి ఏమాత్రం భయపడలేదు. ప్రవక్తలందరిలో ఏ ఒక్కరికి కూడ ఇలాంటి భయంకరమైన పరిస్థితులు ఎదురుకాకున్నను, కేవలం దేవునిపై నమ్మకాన్ని పెంచుకొని భాహ్యాముగా ఎంతో ధైర్యముతో అన్యారాధన మరియు ప్రాణుల ఆరాధనల నుండి అడ్డుకొనుచూ, తీవ్ర వ్యతిరేకత ఎదురైనను శిఖరమువలే నిలకడను ప్రదర్శించిన వారిగా మరే ప్రవక్తను చూపలేరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను." (బరాహీనే అహ్మదియ్య భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట111-112).

మరల ఉన్నత లక్షణాలలో కృతజ్ఞతభావం కూడ ఒకటి. ఈ ఉత్తమ లక్షణపు శిరఖర స్థాయి ఆదర్శమును కూడ మన ప్రియతమ ప్రవక్తయే చూపించారు. ఏ విధముగానైన అన్ని వేళల అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞుడిగా జీవించాలని, అందరి కంటే ఎక్కువ అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞ దాసుడిగా మారాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవకాశాల కోసం ఎదురు చూసేవారు. ఈ క్రమంలోనే ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ లక్ష్యము కొరకు హుజూర్ (స) "ఓ నా అల్లాహ్! నీవు నన్ను అధికముగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, అధికముగా నిన్ను స్మరించుకొను వాడిగా మార్చుము" అని దుఆలు చేసేవారు. (సునన్ అబూ దావూద్, కితాబుల్ వితర్, బాబ్ మా యఖూలూ అర్రిజాలు ఇజా అస్లం, హదీస్ 1510)

మరొక కథనములో ఈ వధాలు అధికముగా జోడించడబడ్డాయి. ఓ అల్లాహ్! నేను అందరి కంటే ఎక్కువగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, నీ హితబోధనలను అనుసరించువాడిగా, నీ వసియ్యత్‌ను గుర్తుంచుకునే వాడిగా తీర్చిదిద్దుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 216, హదీస్ 8087, ముసన్నిద్ అబూ హురైరహ్, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహరూత్ 1998)

ఎంత గొప్ప వినమ్రతో చూడండి!. ప్రపంచములోనే అందరి కన్న ఎక్కువ కృతజ్ఞతలు తెల్పు వారే ఇంకా ఎక్కువ కృతజ్ఞతలు తెల్పు అవకాశంను కల్పించమని దుఆలు చేస్తున్నారు.

ఒక సందర్భములో హుజూర్ సల్లల్లాహు అలై హి వలస్లం ఒక రొట్టెను ఖర్జూర పండుతో కలిపి తినుచూ, ఈ ఖర్జూర పండే ఈ రొట్టెకు కూర వంటిది అని తెల్పుతూ అందుకు కూడ కృతజ్ఞతలు తెల్పినారు. (సునన్ అబూ దావూద్, కితాబుల్ అత్‌అమతు, బాబ్ ఫి తమ్రతు, హదీస్ 3830)

ఎక్కువగా హుజూర్ (స) పచ్చడితోగాని, నీటిలో నానపెట్టిగాని రొట్టెను తీనేవారు. అయినా కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపేవారు. (సహిహుల్ అసర్వ జమీలుల్ అబర్ మిన్ సీరత్ ఖైరుల్ బషర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 1, పుట 254, మక్తబతు రవాఅల్ మమ్‌లుకతు, జిద్దా 2010)

ఈ రోజులలో మనలో అనేక మందికి రుచికరమైన భోజనాలు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



అందుబాటులో ఉన్నాయి. అయినా కూడ వేలాది వేషాలు వేస్తారు. వీటి వలనే అనగా భార్య రుచికరమైన వంటలు చేయలేదని కొన్ని సార్లు ఇళ్ళలో విభేదాలు, కలహాలు వస్తుంటాయి.

కాని మక్కా విజయము రోజున హుజూర్ (స) ఎంతో విధేయతను ప్రదర్శిస్తూ ఒక అసాధారణమైన కృతజ్ఞతను ఉదాహరణగా నెలకొల్పడం జరిగింది. కథనములో ఇలా గలదు. హుజూర్ (స) జిత్తవా ప్రాంతానికి చేరుకొన్నప్పుడు వారు (స) యమామకు చెందిన ఎర్రని తలపాగను చుట్టుకొని, తమ గుర్రముపై కూర్చొని ఉన్నారు. పైగా అల్లాహ్ తాలా తమకు విజయాన్ని చేకూర్చినాడని, ఎంతో గౌరవాన్ని కల్పించినాడని ఎంతో విధేయతతో, కృతజ్ఞతతో తమ తల వెంట్రుకలు గుర్రపు కజావకు తగులునట్లుగా తమ తల వంచుకొని ఆ ప్రాంతములోకి ప్రవేశించారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 546, జికర్ అల్ అస్బాబ్ అల్ మోజబతూ అల్ మసీర్ ఇలా మక్కతు వ జికర్ ఫతహ్ మక్కతు.... ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)

మరల హుజూర్ (స) గారి ఉపకార దృక్పథం మరియు కృతజ్ఞత భావపు మరొక ఉత్తమమైన ఉదాహరణ మనకు ఈ విధముగా లభిస్తుంది. మక్కాలో ముసల్మానులపై అవిశ్వాసులు చాలా దౌర్జ్యాలు చేసినప్పుడు ముసల్మానులు ఎబిసీనియా వైపు ప్రస్తానం చేశారు. ఎబిసీనియా రాజు వారికి ఆశ్రయంను కల్పించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నజాషి చక్రవర్తి ఉపకారమును ఎల్లప్పుడు గుర్తుచేసుకునేవారు. ఈ క్రమంలోనే ఒకసారి నజాషి బృందం ఎబిసీనియా నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని స్వాగతించడం కొరకు స్వయముగా లేచి నిలబడ్డారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! వారిని స్వాగతించుటకు మేము చాలును కదా!. వారిని మేము స్వాగతిస్తాము, వారికి మేము ఆతిథ్యమును అందిస్తాము, ఈ విషయంలో మీరు ఇబ్బంది పడకండి అని విన్నవించుకోగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు “ వీరు మన మిత్రుల పట్ల చాలా ఉత్తమముగా వ్యవహరించారు. ఎంతో గౌరవముగా తమ ప్రాంతములో ఆశ్రయాన్ని కల్పించారు. అందుకే వారు చేసిన ఉపకారానికి పరోపకారముగా నేనే స్వయముగా సేవ చేయాలని భావిస్తున్నాను” అని సమాధానమిచ్చారు. (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 72, బాబ్ జికర్ మఘాజియా ఘుజ్వయే ఖైబర్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

కావున ఇక్కడికి ప్రస్థానం చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి హుజూర్ (స) ఆదర్శం ఒక ఉదాహరణ కావలెను. ఇక్కడి ప్రభుత్వాలు మనకు ఆశ్రయాన్ని కల్పించి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పర్చినాయి. కావున ఈ ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ దేశ అభ్యున్నతి కొరకు తమ శక్తిసామర్థ్యాలన్నింటిని ఉపయోగించాలి. అదే విధముగా ఈ దేశ ప్రజలకు కేవలం ఇస్లాం బోధనలను పరిచయం చేయడం కాకుండా స్వయముగా ఆచరిస్తూ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు ఇలా ఉంటాయని తెలియజేయండి. మరల గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా ఈ దేశానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి. అదే విధముగా తప్పుడు విధానాల ద్వారా ప్రభుత్వాల నుండి సహకారం పొందాలని గాని, మరే విధముగానైన ప్రయోజనంను పొందాలని గాని చూడకూడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకు ఇస్లాం ధర్మము లభించినందుకు, అన్ని రకాల గుణగణాల ఆంతర్యము, వాటి ఉన్నత ప్రామాణికమును గూర్చి మనకు అవగాహన కల్పించినందుకు మనం ఎల్లప్పుడు కృతజ్ఞతను వ్యక్తపర్చాలి. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి అస్సలాతో వస్సలాం ఇలా తెల్పినారు: “ అల్లాహ్ తాలా సంపూర్ణమైన, సదా కొనసాగునట్టి సిద్ధాంతాల విధానాలను ఎలాంటి కష్టము, బాధను అనుభవించకుండానే మనకు మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తెలియజేయడం అల్లాహ్ తాలా యొక్క గొప్ప అనుగ్రహపు చిహ్నముగా చెప్పుకోవచ్చును. ” ఎలాంటి కృషి చేయకున్నను అతడు మనకు సన్మార్గమును చూపినాడు. “ఆనాటి ప్రజలకు ఆ కాలంలో చూపినటు వంటి మార్గము నేటికి అనేక మంది విద్వాంసులకు కూడ అవగతం కాలేదు. అందుకే అల్లాహ్ తాలా అందించిన ఈ అనుగ్రహాలకు, శుభములకు కృతజ్ఞతలు తెలియజేయండి. కృతజ్ఞత అనగా స్వచ్ఛమైన సిద్ధాంతాలను అనుసరించిన తరువాత రెండవ భాగముగా స్వచ్ఛమైన మనస్సుతో సత్కార్యములను ఆచరించుము. ఆపై తమ స్థితిగతులను చక్కదిద్దుకుంటూ ఆ సిద్ధాంతాలపై నిలకడగా ఉంచాలని, సత్కార్యములను ఆచరించు భాగ్యమును అనుగ్రహించాలని దుఆలు కూడ చేయవలెను. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 149-150).

ఒక అహ్మదీయుడు చూపవలసిన నిజమైన కృతజ్ఞత విధానం ఇది.

మరొక లక్షణం న్యాసమును చెల్లించడం, వాగ్దానాన్ని నెరవేర్చడం.

వల్లజీన హుం లి అమానాతిహిం వ అహ్‌దిహిం రావూన్ .
(మోమిన్:9)

మరల వారు అనగా విశ్వాసులు తమ న్యాసములను, వాగ్దానములను గుర్తు ఉంచు కుంటారు. వాటిని ఏ విధముగా నెరవేర్చవలెను అనే విషయాన్ని మనం చూద్దాం. ఈ లక్షణపు ఉన్నత ప్రామాణికాన్ని కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా నెలకొల్పారు. మన ముందు ఏ విధమైన ఆదర్శమును చూపారు? అని చూద్దాం. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఇస్లామీయ సైన్యం ఖైబర్ కోటలను ముట్టడించిన సమయంలో ఆ కోటలోని ఒక యూద నాయకుని గొర్రెల కాపరి గొర్రెలతో సహా ఇస్లామీయ సైన్యపు ఆధినంలోకి చేరుకున్నాడు. ఆపై ఇస్లాంను స్వీకరించాడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! నేను ఇస్లాంను స్వీకరించాను. నేను యూదుల వద్దకు వెళ్ళాలనుకోవడం లేదు. ఒకవేళ నేను వారి వద్దకు చేరుకున్నచో వారు నాపై దౌర్జన్యం చేస్తారు. కాని వారి గొర్రెలు నా వద్ద ఉన్నవి. వీటిని నేను ఏం చేయాలి? అని విన్నవించుకొనెను. ఇతడు యూదుల గొర్రెల కాపరి. యూద నాయకులు అతని యజమానులు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం “ నీవు ఆ గొర్రెలను తీసుకొని కోట గుమ్మం వరకు వెళ్ళి వాటిని గుమ్మం వైపు మరలగొట్టుము. అవే వాటి యజమానుల వద్దకు వెళ్ళిపోవును” అని తెల్పిరి. ఫలితముగా ఆ కాపరి కోట గుమ్మం వరకు మరలగొట్టి రాగా, కోటలో ఉన్న యూదులు వాటిని వాటి యజమానుల వద్దకు

**ఇమామ్ వాఖ్యము.**

“ నేను నాటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను.

**దుఆ ఆశించువారు : ముహమ్మద్ నజీర్ అహ్మద్,**
**అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

**ఇమామ్ వాఖ్యము.**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత నూతన శాసనము అవతరించబడు సందేశహరుడు, వారి మాధ్యస్థము లేనిదే ప్రవక్తలో లీనమై ఆకాశమున ముహమ్మద్, అహ్మద్ అను నామములు పొందని వ్యక్తి సందేశహరునిగా ప్రళయ దినము వరకు రాలేదు.

**దుఆ ఆశించువారు : మహ్‌మూద్ అహ్మద్ బాబు,**
**అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)**

కొట్టుకొనిపోయారు. (సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 517, జికర్ అల్ మసీర్ ఇలా ఖైబర్, ప్రచురణ దార్ ఇబ్నే హాజమ్ బేహ్రూత్ 2009)

న్యాసమును, నమ్మకాన్ని యుద్ధ సమయంలో కూడ పూర్తి చేయుటకు ఇదొక ఉత్తమమైన ప్రామాణికమునకు ఉదాహరణ. శత్రువుల సంపద చేతికి చిక్కింది. అయినా కూడ ముసల్మానుడైనందున హుజూర్ (స) అతనికి అన్నిటి కంటే ముందుగా న్యాసమును, నమ్మకానికి చెందిన ప్రామాణికము ఉన్నతముగా ఉండాలని, ఆ సంపదపై నీకు గాని, మాకు గాని ఎలాంటి హక్కులేదని, ఆ సంపదను దాని యజమాని వరకు చేరునట్లు చూడాలని నేర్పించడం జరిగింది. నేటి కాలంలో ఈ అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కడ యుద్ధం జరిగినను మీకు ఇలాంటి ఉత్తమమైన ప్రామాణికము కనిపించదు. ఇస్లాంపై, ఇస్లాం బోధనలపై ఆరోపణలు చేయువారే అందరి కంటే ఎక్కువగా నమ్మక ద్రోహానికి పాల్పడుతుంటారు.

మరల వాగ్దానాన్ని నెరవేర్చు విషయాన్ని చూసినచో శత్రువులు కూడ హుజూర్ (స) వాగ్దానాన్ని నెరవేర్చేవారని సాక్షనిచ్చారు. హర్‌ఖిల్ ఆస్థాన సభలో " నేటి వరకు ఆ వ్యక్తి మాతో వాగ్దానం భంగం ఎన్నడు చేయలేదు " అని అబూసుఫ్యాన్ అంగీకరించక తప్పలేదు.

(సహి ముస్లిం, కితాబుల్ జిహాద్ వయసీర్, బాబ్ కుతుబ్ న్నబియ్యి ఇలా హర్‌ఖిల్ ములఖ్ షామ్... హదీస్ 1773)

మరల హుదేబియా ఒప్పందమును చూసుకున్నచో ఒకవైపు ఒప్పందము వ్రాయబడుతుంది. మరోవైపు ఒక వ్యక్తి గొలుసులతో బంధించబడి, ఆ వ్యక్తి ఇస్లాంను స్వీకరించినందుకు గొలుసులతో బంధించడం జరిగింది. తనకు ఆశ్రయం కల్పించమని విన్నవించుకోగా, ఆ వ్యక్తి తండ్రి ఇంకా ఇస్లాం స్వీకరించలేదు. పైగా ఒప్పంద సమయంలో అవిశ్వాసులతో కలసి అతని తండ్రి అక్కడే కూర్చొని ఉన్నాడు. అతని తండ్రి హుజూర్ (స)తో ఒప్పందము జరిగింది. కావున ఒప్పందం ప్రకారం మీరు ఏ వ్యక్తిని కూడ మీరు మీ వెంట తీసుకవెళ్ళకూడదు. కావున అతడు అరిచిన, యాచించిన ఆ వ్యక్తిని కూడ మీరు మీ వెంట తీసుకవెళ్ళకూడదు అని తెలిపెను. అందుకు ఆ వ్యక్తి నేను మరల అవిశ్వాసుల చేతికే అప్పగించ బడుతున్నానా?. వారు నన్ను బాధించెదరు అని అరిచి గగ్గోలు పెట్టసాగెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిస్తూ, ఎందుకనగా ఒప్పందం జరిగింది అని తెలిపినారు. వాస్తవానికి అప్పుడు ఇంకా ఒప్పందం వ్రాస్తూనే ఉన్నారు. కొన్ని నిబంధనలు లిఖించబడ్డాయి. కాని వాటిపై ఇరుపక్షాల వారి సంతకాలు కాలేదు. అయినా కూడ హుజూర్ (స) నిబంధనలు లిఖించబడ్డాయి. కావున ఒక గొప్ప లక్ష్యము కొరకు ఈ ఒప్పందం కొరకు నీవు త్యాగం చేయవలసి ఉంటుంది అని, అందుకే తిరిగి వెళ్ళిపొమ్మని ఆ వ్యక్తికి తెలుపడం జరిగింది. మరల ఈ వ్యక్తికి " నీవు కొన్ని రోజులు సహనం పాటించుము. అల్లాహ్ తాలా మీ కొరకు త్వరలోనే సులువైన ఏర్పాట్లు చేయును అని" శుభ వార్తనిచ్చెను. మరల హుజూర్ (స) ఇలా తెల్పినారు: ఆ ఒప్పందం వలన నేను నిస్సహాయుడనైనాను. ఎందుకనగా నేను వాగ్దాన భంగం చేయను .

(సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 504, అమరుల్ హుదానతు అమర్ అబి జందల్ ఇబ్నే సుహైల్ బిన్ అమూ. ప్రచురణ దార్ ఇబ్నే హాజమ్ బేహ్రూత్ 2009).

హుజూర్ (స) వాగ్దానాలను నెరవేర్చు ప్రామాణికము ఇది. నేటి ప్రాపంచిక ప్రభుత్వాలు ఈ ప్రామాణికానికి దగ్గర్లో కూడ లేవు. ఈ రోజు ఒక ఒప్పందం జరిగితే అది రేపటి రోజున రద్దు చేయబడుతుంది. కావున మనం కూడ మన స్థితిగతులను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలి. తమ రోజు వారి జీవితాలలో మనం మన ఉదాహరణలను చూసుకోవాలి. మన కుటుంబ జీవితంలో కూడ మనం చేసిన వాగ్దానాలను నెరవేర్చుతున్నామా? లేదా అని చూసుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ పరమైన జీవనంలో కూడ వాగ్దానాలను నెరవేర్చు విషయంను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు. ఒక వ్యక్తి తన భార్యతో సహజీవనం కొనసాగిస్తూ, మరల ఆ భార్యకు చెందిన విషయాలను ప్రపంచీకులకు తెలుపడం ప్రళయదినమున పెద్ద మోసముగా భావించబడుతుంది. ( ముస్లిం కితాబుల్ న్నికా, బాబ్ తహరీము అఫ్ష సిర్రు ఇమ్రాఅతి హదీస్ 1437).

నేడు మనం చూస్తున్నదేమిటి? కొందరు చాలా నీచముగా వ్యవహరిస్తుంటారు. చాలా దుర్మార్గమైన, అవమానకరమైన పనులు చేస్తుంటారు. ఇతరులకు కేవలం నోటితో చెప్పడమే కాకుండా వాట్సప్ ద్వారా, మీడియా ద్వారా, మెసెంజర్ ద్వారా, ట్విటర్ ద్వారా విషయాలను చేరవేస్తుంటారు. ఇది అన్ని కంటే పెద్ద ద్రోహం అనబడుతుంది. ఇలాంటి పనులు చేయకూడదని అల్లాహ్ తాలా హెచ్చరించెను. ఒకవేళ విడాకులు తీసుకున్న కూడ ఒకరు మరొకరి లోపాలను బహిర్గతం చేసుకొనే హక్కు వారికి లేదు. ఇది చాలా పెద్ద ద్రోహం అనబడుతుంది. ఇలాంటి వారు అల్లాహ్ తాలా శిక్షకు గురవుతుంటారు. ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా తప్పక ప్రశ్నించును.

కావున ఇలాంటి వారు తమ గురించి ఆలోచించుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట వాగ్దానంను నెరవేర్చు విషయంను గూర్చి ఈ విధముగా తెల్పినారు: "తమ హృదయాలను స్వచ్ఛపర్చుకొనువారు ఎంతటి అదృష్టవంతులు. తమ హృదయాలను అన్ని రకాల మలినాల నుండి శుభ్రపర్చుకుంటారు. ఆపై తమ దేవునితో విధేయతతో కూడిన వాగ్దానంను చేస్తారు. ఎందుకనగా వారు ఎన్నడు వృధా చేయబడరు. దేవుడు కూడ ఎన్నడు వారికి అవమానాన్ని కల్పించడు. ఎందుకనగా వారు దేవుని వారలు, దేవుడు వారి వాడగను. అతడు వారిని అన్నికష్టాల నుండి కాపాడును. "

(కిస్తినూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 19-20)

కావున దేవునితో ఒక ప్రత్యేక అనుబంధమును ఏర్పర్చుకున్నప్పుడే అతని ఆదేశాలను పాటించడం జరుగుతుంది. కుటుంబ పరమైన వాగ్దానాల నుండి బయటి ప్రపంచానికి చెందిన వాగ్దానాల వరకు నెరవేర్చడం జరుగుతుంది. ఇతర అనుబంధాలను నెరవేర్చుకొనుటకు కూడ ఈ నిబంధనలు వర్తిస్తాయి. వ్యాపార ఒప్పందాలు, వాగ్దానాలకు కూడ ఈ నిబంధనలే వర్తిస్తాయి. దేవుని ప్రీతి కొరకే అన్ని రకాల వాగ్దానాలను తమ ముందు పెట్టుకొని అన్ని రకాల నష్టాల నుండి కాపాడబడుటకు దేవుని ఆదేశాల కారణముగా వాగ్దానాలను నెరవేర్చడం జరుగుతుంది. ఇదే ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడి బాధ్యత. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడి బాధ్యత.

మరల విధేయత ఒక గొప్ప విశిష్ట లక్షణం. దానిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేస్తున్నాడు.

వ ఇబాదుర్రహ్మా నిల్లజీన యమ్‌షూన అలల్ అర్‌జి హౌనన్ వ ఇజా ఖతబహుముల్ జాహిలూన ఖాలు సలామా (ఫుర్ఖాన్: 64)

అనగా కరుణామయుడి స్వచ్ఛమైన దాసులు ఎవరనగా, భూమిపై శాంతియుతముగా నడుస్తారు, ఎప్పుడైన మూర్ఖులు వారితో దురుసుగా మాట్లాడుతున్నప్పుడు వారితో వారు తగువులాడరు, పైగా మేము మీ క్షేమము కొరకు ప్రార్థిస్తున్నామని చెప్పి అక్కడి నుండి వైదొలుగుతారు. అనవసర విషయాలు మాట్లాడరు. ఈ విషయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నడవడిక ఎలా ఉండేదో చూద్దాం. హజ్రత్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను: క్రైస్తవులు మరియమ్మ కుమారుడైన ఏసును పొగడినట్లుగా మీరు నన్ను అతిగా పొగడకుము. నేను కేవలం అల్లాహ్ దాసుడిని. కావున మీరు కూడ నన్ను కేవలం అల్లాహ్ దాసుడు, అతని సందేశహరుడని మాత్రమే పలుకుము. (సహి బుఖారి, కితాబుల్ అహదీసుల్ అన్బియా, బాబ్ ఖౌలుల్లాహ్ వ

అజ్కర్ ఫిల్ కితాబి మరియమ... హదీస్ 3445).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు: ఈ ప్రపంచములో మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరేవ్యరిక్తి కూడ సంపూర్ణమైన ఆదర్శం లభించదు. ప్రళయ దినము వరకు కూడ లభించదు. మరల చూడండి! సర్వాధికారాలు లభించినప్పటికి కూడ హుజూర్ (స) ఎల్లప్పుడు దాసుడిగానే ఉన్నారు. అందుకే పదే పదే

ఇన్నమా అనా బషరున్ మిస్లుకుం (అల్ కాఅఫ్:111)

అని పలుకేవారు. చివరికి దైవఏకత్వంతో కూడిన వాక్యములో కూడ హుజూర్ (స) దాసుడనే నియమాన్ని ఒక భాగంగా చేర్చడం జరిగింది. అలా అంగీకరించనిదే ఒక ముసల్మానుడు ముసల్మానుడు అనబడలేడు. అందుకే ఆలోచించండి! మరల ఆలోచించండి! ఉన్నత శిఖరానికి చేరుకొని కూడ దాసుడననే భావాన్ని మరిచిపోనటు వంటి సంపూర్ణ మార్గదర్శకుని జీవితం మనకు ఇతరుల గురించి ఇలా ఆలోచించడం, అలా మాట్లాడుకోవడం వంటివన్ని అనవసరమని, వ్యర్థమైనదనే పాఠాన్ని బోధిస్తుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 117-118).

మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు: మీరు మీ సమస్యల పరిష్కారం కొరకు నా వద్దకు వస్తుంటారు. నేను కూడ ఒక మానవుడినే. బహుశా మీ ఇరువురిలో ఒకరు మరొకరిని మించి మాటకారితనంతో ఆధారాలను ప్రవేశ పెట్టవచ్చును. ఆ వాదనలు విన్న తరువాత వాదనలకు అనుగుణముగా ఎక్కువ ఆధారాలు, సాక్ష్యాలను చూపించువారి పక్షంలో నేను తీర్పు నిస్తుంటాను. కావున ఆ ఆధారాలు, సాక్ష్యాల దృష్ట్యా నేను ఎవరికైన వారి సోదరుడి ఆస్తిలో నుండి కొంత భాగమును ఇచ్చినచో అనగా వాస్తవానికి అది అతని సోదరుడికే చెందినదైనను వాదనలు, సాక్ష్యాలు మరొకరికి అనుగుణముగా ఉన్నందున నేను వారి పక్షంలో తీర్పునివ్వవచ్చును. అప్పుడు అతడు దానిని తీసుకోకుండా నిరాకరించవలెను. ఎందుకనగా ఒకవేళ అలా తీసుకున్నచో నేను అతనికి ఒక నిప్పు కణం ఇస్తున్నానని అర్థం చేసుకోవలెను. (సహి బుఖారి, కితాబుల్ షహాదత్, బాబ్ మన్ అఖామ అల్ బైనతు బఅద యమీని హదీస్ 2680).

మీ పక్షంలో తీర్మాణం చేయించుకోగలరు. కాని ఆ తీర్మాణం నిప్పు కణంతో సమానం. కావున ఆ నిప్పు కణం నుండి దూరముండుటకు ప్రయత్నించుము. అనగా నరకపు అగ్ని నుండి నిన్ను నీవు కాపాడుకో. ఇది నాది కాదు అని స్పష్టముగా తెలియజేయుము. అది ఎవరికి చెందునో ఖచ్చితముగా తెలియజేయుము.

కావున ఎవరైతే తప్పుడు తీర్మాణాలు చేయించుకోవడం కోసం ప్రయత్నాలు చేయుదురో వారిది చాలా భయంకరమైన స్థితి. హుజూర్ (స) ఇంట్లో కూడ ఎంతో వినయంగా ఉండేవారు. వారి (స) స్థితిని, వారు వారి భార్యలకు సహాకారం చేయు విషయమును గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్హా ఇలా తెల్పుచున్నారు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ గృహంలో గృహిణిలకు ఇంటి పనులలో సహాయం చేసేవారు. హుజూర్ (స) స్వయముగా తమ దుస్తువులను తామే ఉతుకునే వారు. ఇంటిని ఊడ్చేవారు. స్వయముగా ఒంటెను కట్టేసేవారు. నీళ్ళు తీసుకవచ్చే జంతువులకు స్వయముగా గడ్డి వేసేవారు. మేకల పాలు పితికేవారు. తమ పనులన్ని తామే స్వయముగా చేసుకునేవారు. సేవకులతో ఏదైన పని చేయించుకున్నచో అందులో కూడ వారికి సహకరించేవారు. చివరికి వారితో కలసి పిండిని కలిపేవారు. (అష్షఫా బతఅరీఫ్ హుఖూఖుల్ ముస్తఫా పుట 176, హదీస్ 271,272, 273. బాబ్ అస్సాని ఫసల్ ఫి తవాజిఅ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ జాయిజతు దబి అద్దవలియతు లిల్ ఖుర్ఆన్ అల్ కరీం 2013) (వసాయిలుల్ వసూల్ ఇలా షిమాఇలి రసూలు సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 1, పుట 241, దారుల్ మిన్హాజ్ జద్దా 1425 హిజ్రి, ఇజా షామల)

నేటి కాలంలో గృహాలలో పురుషులు గర్వాన్ని ప్రదర్శిస్తుంటారు. బట్టలు సమయానికి ఉతకలేక పోయినచో ఇంట్లో గొడవలు చేస్తుంటారు. వాస్తవానికి ప్రజలు నేడు దుస్తువులను చేతులతో ఉతకడం లేదు. వాషింగ్ మిషిన్ ఇంట్లోనే ఉంటుంది. స్వయముగా వారు కూడ వాషింగ్ మిషన్‌లో బట్టలు వేసి ఉతుక్కోవచ్చును. కాని ఈ చిన్నపాటి పనిని కూడ చేసుకోలేక పోవుచున్నారు. ఇల్లు ఉడవడం వంటి పనులే లేవు. వాటికి బదులుగా హూవెర్‌లు వచ్చాయి. ఎలాంటి కష్టం తెలియకుండా హూవెర్‌ను ఇంట్లో తిప్పినచో పని అయిపోతుంది. అయినా కూడ వేషాలు వేస్తుంటారు. అందుకే కుటుంబాలలో రోజు రోజుకు కలహాలు పెరిపోతున్నాయి. అందుకే అహ్మదీయులమైన మనం మన నడవడికను పరిశీలించుకోవాలి.

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బయటి ప్రపంచపు వ్యవహారమును చూసినచో అందులో కూడ మనకు ఒక ఆదర్శవంతమైన ఉదాహరణ కనిపిస్తుంది. ఈ విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: “ గర్వితుడు దేవుని సింహాసంపై కూర్చోవాలని భావిస్తుంటాడు. కావున ఇంతటి దుష్ట ఆలోచనల నుండి ఎల్లప్పుడు శరణు వేడుకొనుము. నిశ్చయముగా అల్లాహ్ తాలా నీ కొరకు వాగ్దానాలు చేసినను. అప్పుడు కూడ నీవు వినమ్రతనే అవలంభించుము. ఎందకనగా వినమ్రతను అవలంభించువారే దేవుని ప్రేమికులు అవుతారు. చూడండి మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి విజయాలు గత ప్రవక్తలందరి కన్న ఎన్నో రెట్లు అధికముగా ఉన్నప్పటికి హుజూర్ (స) కు అల్లాహ్ తాలా విజయంను చేకూర్చిన ప్రతిసారి వినమ్రతను అవలంభించేవారు.

ఒకసారి జరిగిన సంఘటన. ఒక వ్యక్తిని హుజూర్ (స) వద్దకు బంధించి తీసుకరావడం జరిగింది. అతడు హుజూర్ (స) ను చూసి భయంతో కంపించి పోతుండెను. కాని అతనిని హుజూర్ (స) వద్దకు తీసుక వచ్చినప్పుడు హుజూర్ (స) ఎంతో మృదువుగా, సున్నితముగా నీవు ఎందుకు అంతగా భయపడుచున్నావు ?. వాస్తవానికి నేను కూడ నీ వలే ఒక మానవుడినే కదా!, ఒక వృద్ధురాలి కుమారుడినే కదా! అని ధైర్యం చెప్పారు. ” (మల్ఫూజాత్ సంపుటి, పుట 258)

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రదర్శించిన వినమ్రత, విధేయతను గూర్చి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచున్నారు: “ కేవలం గొప్పలకు వెళ్ళి, అనవసరముగా గర్వమును ప్రదర్శిస్తూ ఉండడం కంటే వాటినన్నింటి నుండి దూరం ఉండుటకు ప్రయత్నించవలెను. ఆపై విధేయతను, వినయంను అలవర్చుకోవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి. వాస్తవానికి అందరికంటే ఎక్కువగా గౌరవించబడే మహానుభావులు. వారి విధేయత, వినయంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడింది. ఒక అంధుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో పవిత్ర ఖుర్ఆన్ నేర్చుకునేవాడు. ఒకరోజు హుజూర్ (స) సన్నిధిలో మక్కాకు చెందిన ప్రముఖులు, నగర నాయకులు సమావేశ మైయ్యారు. హుజూర్ (స) వారితో సంభాషించుచుండెను. ఆ సంభాషణల వలన కొంచం ఆలస్యమైనందుకు ఆ అంధుడు అక్కడి నుండి వెళ్ళిపోయెను. చూసినచో ఇదొక సాధరణమైన విషయం. కాని అల్లాహ్ తాలా ఈ విషయంను గూర్చి ఒక ప్రత్యేక ఆధ్యాయమునే అవతరింపజేశాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అంధుని ఇంటికి వెళ్ళి, అతనిని వెంట తీసుకొచ్చి తన శుభప్రదమైన దుప్పటిలో కూర్చోబెట్టినారు. ”

మరల హుజూర్ (అ) ఇలా తెల్పుచున్నారు: “వాస్తవమేమనగా,

ఎవరి మనస్సులో దేవుని వైభవం సిద్ధించునో వారు తప్పకుండా వినయత, , విధేయతలు గల వారగుదురు. ఎందుకనగా వారు దేవుని అద్వితీయత పట్ల ఎల్లప్పుడు భయభ్రాంతులకు గురైపోతుంటారు.

ఎవరైతే దేవున్ని గూర్చి ఎక్కువగా తెలుసుకుంటారో వారు అంతే స్థాయిలో భయభ్రాంతులకు గురి అవుతుంటారు. " ఎందుకనగా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా అనుగ్రహించువాడో అదే విధముగా తిరిగి తీసుకొనువాడు కూడ. ఒకవేళ ఏదేని విషయంలో కోపగ్రస్తుడైనచో క్షణంలోనే అతని సర్వస్వాన్ని నాశనం చేయును. అందుకే ఈ విషయాలను గ్రహించుము. వీటిని గుర్తుంచుకొనుము. వాటిని ఆచరించుము. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 343-344)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చేసిన ఉపదేశము నిశ్చయముగా మనం ఎల్లప్పుడు ఆచరించదగినదై యుండును. కావున హుజూర్ (స) ఉపదేశములు నిశ్చయముగా మనలను ఆలోచించునట్లు చేయవలెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఇలా తెల్పినారు: మీలో ఎవరు కూడ మీ కర్మల ఫలితముగా మోక్షమును పొందలేరు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు కూడనా? అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిస్తూ, నేను కూడ నా కర్మల వలన మోక్షమును పొందలేను. కాని అల్లాహ్ తాలా నన్ను తన కరుణా ప్రపూర్ణమైన నీడలోకి తీసుకొనును అని తెల్పినారు. మరల హుజూర్ (స) ఇలా తెల్పినారు: అందుకే మీరు సరైన నడవడికను నడవండి. ధర్మశాస్త్రముకు ఎల్లప్పుడు సమీపంలో ఉండుము. ఉదయం, సాయంత్రం మరియు రాత్రి వేళలో ప్రార్థనలు చేయండి. ఎల్లప్పుడు మధ్యేమార్గంను అవలంభించండి. అప్పుడే మీరు మీ గమ్యాన్ని చేరుకోలగరు. ప్రార్థనలు చేయండి. మధ్యే మార్గంను అవలంభించుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 753, హదీస్ 10688. ముసన్నిద్ అబు హురైరహ్ ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహరూత్ 1998).

అన్ని వసులలో మధ్యేమార్గమును అనుసరించాలి. ప్రాపంచికతలో లీనమైపోకూడదు. ప్రాపంచికతను అవసరమైనంత మేరకే అనుసరించమని అల్లాహ్ తాలా ఆదేశించాదు. ఇందులో కూడ మధ్యే మార్గమును అనుసరించాలి. అల్లాహ్‌ను మరిచిపోవద్దు. అల్లాహ్ తాలా హక్కులను చెల్లించు విషయం వచ్చినప్పుడు చెల్లించుటకే ప్రాధాన్యతనివ్వాలి. వ్యాపారం పట్ల కూడ శ్రద్ధను చూపాలి. అందుకు తగినంత సమయాన్ని కూడ కేటాయించాలి. కాని వ్యాపారం దేవునికి పోటిగా నిలబడకూడదు. ఎల్లప్పుడు ధార్మికతకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నివ్వాలి. ఇలా ఇచ్చినప్పుడే హుజూర్ (స) తెల్పినట్లుగా మీరు మీ లక్ష్యాన్ని చేరుకుంటారు. అల్లాహ్ తాలా దయ మీకు లభించును. అతని అనుగ్రహం మీకు లభించును. ఈ విషయం ద్వారా మనపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విధేయత బహిర్గత మైనట్లుగానే, వారిలో ఉన్నటు వంటి దైవభీతి, దైవాగ్రహంను గూర్చి కూడ మనకు అర్థమవుతుంది. మరల ఇట్లు తెల్పినారు: నా పరిస్థితియే ఇలా ఉన్నచో మరి మీకు దేవున్ని సంతృప్తి పరుచాలనే, అతని దయను యాచించాలని ఎంతటి చింతన ఉండవలెనో ఆలోచించండి. దేవుని ఈ దయానుగ్రహాలే అతని బహుమతులకు అర్హులను చేస్తాయి. ఏ మార్గం ద్వారా మనం ఆమోదించబడుతామో మనకు తెలియదు. అందుకే అతని దయానుగ్రహాలను పొందడం కొరకు తమ ప్రార్థనలను ఉన్నత విలువలను అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను.

బాహ్యా స్థితిగతులు, మానవుని ముఖ సంకేతాలు అతని గుణగణాలకు అద్దం పట్టును. ఈ విషయమును గూర్చి సహాబాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఏ విధముగా తెలియజేయు చున్నారో చూదండి. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలందరిలో ఎక్కువ అందమును కల్గియున్నారు. ఉత్తమ గుణగణాలను కల్గి ఉన్నారు. (సహి బుఖారి, కితాబు మనాఖిబ్, బాబ్ సిఫతున్నబియూ (స), హదీస్ 3549)

ప్రజలు కొంచం అందముగా ఉన్నచో వారిలో గర్వము మొదలవుతుంది. కాని హుజూర్ (స) ఇలా దుఆలు చేసేవారు. ఓ అల్లాహ్! ఏ విధముగానైతే నీవు నన్ను అందముగా పుట్టించావో అదే విధముగా అందమైన జీవితాన్ని ప్రసాదించుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్. సంపుటి 8, పుట 288, హదీస్ 25736, ముసన్నిద్ ఆయిషా రజి. ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహరూత్ 1998).

నేను ఇప్పుడు ప్రస్తావించిన ఘట్టాలు హుజూర్ (స) గారి జీవితానికి చెందిన కొన్ని విశిష్టతలు. వీటి ద్వారా హుజూర్ (స) గారి జీవిత చరిత్ర మనకు అర్థమవుతుంది. కాని వినమ్రత ఏమిటంటే దేవునితో దుఆ చేయడం. అనగా నా జీవిత చరిత్ర, నా గుణగణాలు, నా ప్రార్థనల ప్రామాణికాలు ఎల్లప్పుడు నీకు, నీ ప్రాణకోటికి నచ్చునట్లుగా మలుచుము అని దుఆ చేయడం.

మరొక అనుచరులు ఇలా సాక్ష్యమిస్తున్నారు: నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము కంటే ఎక్కువగా చిరునవ్వు చిందించూ ముఖమును గాని, చిరునవ్వును గాని మరొకరిది చూడలేదు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మా రయిత అహదున్ అక్సర తబస్సుమా హదీస్ 3641).

ఉమ్మే మఅబుద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వంను గూర్చి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూరము నుండి చూచినను అందరి కన్న అందముగా కనిపించే వారు. దగ్గరి నుండి చూచినచో ఎంతో మధురమైన పలకరింపులు, అద్భుతమైన గణగణాలు కనిపించును. (ముస్తద్రిక్ అలల్ సహిహైయిన్ లిల్ హాకిమ్, సంపుటి 3, పుట 10-11, కితాబుల్ హిజ్రత్ హదీస్ 4247, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002).

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) ప్రజలందరిలో చాలా విశాలమైన చాతిని కల్గి ఉండేవారు. మాట్లాడు విషయంలో కూడ అందరి కంటే బాగుగా మాట్లాడేవారు. అందరికంటే చాలా అందముగా ఉండేవారు. సమాజిక పరమైన వ్యవహారములో అందరి కంటే ఉన్నతులు , గౌరవనీయులుగా గుర్తించబడేవారు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ వస్ఫ్ ఆఖిర్ మిన్ అలీ. హదీస్ 3638)

హుజూర్ (స) గారి ఉత్తమ గుణగణాలకు చెందిన అనేక ఉదాహరణలు గలవు. హుజూర్ (స) గారి గుణగణాలలో ఏ లక్షణమును తీసుకున్నను వాటిలో హుజూర్ (స) పరిపూర్ణముగా, సంతృప్తి కరముగా కనిపించెదరు. ఈ ఆదర్శవంతమైన నడవడికనే అనుసరించమని అల్లాహ్ తాలా మనకు ఆదేశించాదు. కావున మనం ప్రపంచానికి ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాస్తవమైన ముఖాన్ని పరిచయం చేయాలని భావించుకున్నచో అట్టి ముఖమును తమ ఆచరణల ద్వారా నడవడిక ద్వారా చూపించవలెయును. అప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్‌లో చేరిన ఉద్దేశం నెరవేరుతుంది. వారి(అ)ని అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మమును వ్యాపింపజేయుటకే నేటి కాలంలో అవతరింప జేశాదు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గుణగణాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పినారు: " పవిత్ర ఖుర్‌ఆన్‌లో హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి తెలుపబడిన ఉత్తమ గుణగణాలు హజ్రత్ మూసా (అ) కంటే వేలాది రెట్లు ఎక్కువ

స్థాయిలో గలవు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు: వివిధ ప్రవక్తలలో లభించునట్టి ఉత్తమ గుణగణాలన్ని హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంలో మమేకమైయ్యాయి. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీమ్ (ఖలమ్:5) అనగా నీవు గుణగణాలలో శిఖర స్థాయికి చేరుకున్నావు అని కూడ పేర్కొనడం జరిగింది. గొప్పది అనే పదంతో పాటు ఏ వస్తువును పొగిడిన కూడ అది అరబ్ జాతీయతలో దాని శిఖర స్థాయికి అది చేరుకున్నదని అర్థం. ఉదా॥ ఒకవేళ ఇది ఒక గొప్ప వృక్షము అని పేర్కొనబడినచో దాని అర్థమేమనగా, ఒక వృక్షము ఎంత ఎత్తుకు ఎదుగగలదో, ఎంత మందముగా వ్యాపించ గలదో, ఏ మేరకు విస్తరించగలదో అవన్నియు ఈ చెట్టులో గలవని అర్థం. అలాగే ఈ సూక్తిని కూడ అర్థం చేసుకోవలెను. ఒక మానవునికి ఏ స్థాయి మేరకు ఉత్తమ గుణగణాలు, విశిష్టతలు అలవడుతాయో, అవన్నియు సంపూర్ణ స్థాయిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో గలవు అని అర్థం. కావున ఇది ఎంత గొప్ప పొగడ్తా అనగా ఇంతకు మించిన పొగడ్తా అంటూ మరొకటి సాధ్యము కాదు.

(బరాహీనే అహ్మదియ్య, భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 606, అనుబంధము సంఖ్య 3)

మరల హుజూర్ (అ) ఇట్లు తెల్పుచున్నారు: "ఒక మానవుడు తన మొత్తం ఉనికితో, తన లక్షణాలతో, తన ఆచరణలతో, తన కర్మలతో, తన ఆధ్యాత్మికతతో, తమ పవిత్రమైన శక్తిసామర్థ్యములతో పూర్తి స్థాయిలో సంపూర్ణతకు చెందిన ఉదాహరణను విజ్ఞానపరంగా, ఆచరణల పరంగా, సత్యపరంగా, నిలకడ పరంగా ప్రదర్శించి ఒక సంపూర్ణ మానవుడిగా గుర్తించబడ్డారు. ............ఆ మానవుడు అందరి కంటే సంపూర్ణుడు. సంపూర్ణ మానవుడు, సంపూర్ణ ప్రవక్త, పరిపూర్ణమైన శుభములతో అవతరించాడు. వారి ఆధ్యాత్మిక అవతరణ వలన మరియు పుణ్య పాపముల వివరణల వలన ప్రపంచపు ప్రథమ ప్రళయదినము బహిర్గతమైనది. నిర్జీవంగా పడి ఉన్న ఒకలోకం మొత్తం వారి ఆగమనం వలన జీవం పోసుకుంది. ఆ శుభప్రదమైన ప్రవక్త, ఖాతముల్ అన్బియా, గత ప్రవక్తల నాయకుడు, సందేశహరులందరి నాయకుడు, ప్రవక్తలందరికి గర్వకారకుడే జనాబ్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ఓ మా ప్రియమైన అల్లాహ్! ఈ మా ప్రియమైన ప్రవక్తపై ప్రపంచం ఆరంభమైన నాటి నుండి నేటి వరకు ఎవరిపై కురిపించని కరుణను, దరూద్‌ను పంపుము, కురిపించుము. ఒకవేళ ఈ వైభవోపేతమైన ప్రవక్త ఈ ప్రపంచములో అవతరించనిచో ఈ ప్రపంచములో అవతరించిన తక్కువ పరిధి గల ప్రవక్తలు అనగా యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడైన ఏసు, మలాకి, యహయా, జకరియ్యా వంటి వారి సత్యతపై మన వద్ద ఎలాంటి ఆధారాలు ఉండేవి కావు. వాస్తవానికి వీరందరు దైవ నిర్ణయితలు, పవిత్రులు, దైవ ప్రేమికులు. ఆ మహా ప్రవక్త ఉపకారం వలనే ప్రపంచములో వీరందరు కూడ సత్యవంతులుగా గుర్తించబడు చున్నారు.

అల్లాహుమ్మ సల్లి వసల్లిం వ బారిక్ అలైహి వ ఆలిహి వ అస్హాబిహి అజ్మయీన వ ఆఖరిరూ దఅవానా అనిల్ హందుల్లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

(అత్మామే ఉజ్జత్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

అల్లాహ్ తాలా ఈ సంపూర్ణ ప్రవక్త సమాజంలో చేరినందున ఇట్టి సమాజపు హక్కులన్నింటిని చెల్లించు భాగ్యమును, మరియు అందమైన తెజోవంతమైన ముఖపర్చస్సును ప్రపంచం ముందు ప్రవేశపెట్టి ప్రపంచమును ఆంధాకారము నుండి దూరము చేయు భాగ్యమును కూడ కల్పించుగాకా! అల్లాహ్ తాలా ఇందకు మనందరికి అవకాశమును కల్పించుగాకా! ఆమీన్.

దుఆ చేయండి. .... దుఆ.......

కృతజ్ఞతలతో...అల్ ఫజల్ ఇంటర్‌నేష్నల్ వార పత్రిక,

ఆగష్టు 13, 2019.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత నూతన శాసనము అవతరించబడు సందేశహరుడు, వారి మాధ్యస్థము లేనిదే ప్రవక్తలో లీనమై ఆకాశమున ముహమ్మద్, అహ్మద్ అను నామములు పొందని వ్యక్తి సందేశహరునిగా ప్రళయ దినము వరకు రాలేడు. ఉచితముగానే ప్రవక్తత్వ బిరుదు ప్రసాదించబడదు. وَمَنِ ادَّعٰى فَقَدْ كَفَرَ ఇటుల ప్రకటించు వ్యక్తి అవిశ్వాసి అగును. వాస్తవానికి అపరిచిత తెర యున్నంత వరకు ఎవరైనా సందేశహరుడు అనబడినచో ఆ వ్యక్తి ఖాతమ్ అను ముద్రను తొలిగించు వ్యక్తి అగునను రహస్యము ఖాతమన్నబియ్యాన్‌లో గలదు. కాని ఎవరైనా ఈ ఖాతమున్నబియ్యాన్‌లోనే పూర్తిగా లీనమైనచో అపరిచితము లేనందున అతని పేరే పొందినచో పరిశుద్ధ దర్పణము వలే అతనిలో ముహమ్మద్ ముఖము దర్శనమిచ్చినచో ముద్రను తొలగించకుండానే అతను సందేశహరుడనబడును. ఎందుకనగా అతను ఛాయ రూపంలో ముహమ్మదే. ఛాయరూపంలో ముహమ్మద్, అహ్మద్ అని నామకరణం చేయబడిన వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేసినను సయ్యద్నా ముహమ్మద్ (సల్లం) ఖాతమున్నబియ్యాన్ గానే యుందురు. ఎందుకనగా ఈ రెండవ ముహమ్మద్ (సల్ల) ఆ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపమే. వారి నామమే. కాని ముద్రను తొలిగించకుండా ఈసా అలైహిస్సలాం రాలేరు. ఎందుకనగా వారి ప్రవక్తుత్వము వేరే ప్రవక్తుత్వం. ఛాయ రూపంలో కూడ ఎటువంటి వ్యక్తి సందేశహరుడు, ప్రవక్తగా రాలేనిచో ఈ సూక్తికి అర్థమేమిటి?.

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ

ఈ భావములో నేను ప్రవక్తుత్వము, అవతరణను తిరస్కరించను, ఈ భావములోనే సహీ ముస్లింలో మసీహ్ మౌవూద్ సందేశహరుడని నామకరణం చేయబడును. అల్లాహ్ తరుపున పరోక్ష వార్తలు పొందు వ్యక్తి సందేశహరుడనక మరే నామముతో పిలువబడునో చెప్పగలరు. ముహద్దిస్ అని నామకరణం చేయబడునంటే ఏ నిఘంటవులో తహ్‌దీస్ అను పదమునకు పరోక్ష వార్తలు పొందువాడని లేదు. కాని ప్రవక్తుత్వమనగా పరోక్ష వార్తలు పొందుట. నబి అను పదము అరబి, ఇబ్రానీలో ఒకే విధముగా గలదు. ఇబ్రానీలో నాబి అందురు. సందేశహరునికి శాసనము తప్పనిసరి కాదు. ఇది కేవలం అనుగ్రహమే. దీని ద్వారా పరోక్ష వార్తలందును. నేను నాటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను. అల్లాహ్ స్వయముగా నాకీ నామములు సూచించినప్పుడు నేనెందుకు నిరాకరింతును, అతను తప్ప ఇతరులతో ఎందుకు భయపడుదును. నన్ను పంపిన అల్లాహ్ ప్రమాణముగా, అతనితో అసత్యమును అంటగట్టుట శాపగ్రహీతుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్‌గా చేసి పంపెను. పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను నేను విశ్వసించినట్లు ఇసుమంత కూడ తేడా లేకుండా నాకందిన అల్లాహ్ వాణిని కూడ నేను విశ్వసింతును. వరుస సంకేతములతో దాని సత్యము నాపై స్పష్టమైనది. నాపై అవతరించుచున్న పవిత్ర దైవవాణి హజ్రత్ మూసా, హజ్రత్ ఈసా, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై తన శాసనమును అవతరింపజేసిన అల్లాహ్ శాసనమని నేను దైవ గృహములో నిలబడి ప్రమాణముతో చెప్పగలను. నా కొరకు భూమ్యాకాశములు కూడ సాక్ష్యమిచ్చినవి. నేను అల్లాహ్ ప్రతినిధినని భూమ్యాకాశములు ప్రకటించినవి. కాని భవిష్యవాణీల అనుసారము తిరస్కరించబడుట కూడ తప్పనిసరి. అందుకే హృదయములపై తెరలు పడియున్న వ్యక్తులు స్వీకరించరు. అల్లాహ్ సదా తన ప్రవక్తలకు సహకరించినట్లు తప్పక నాకు సహకరించునని నాకు తెలుసు. అల్లాహ్ సహాయము వారికి లేనందున నాకెదురుగా ఎవరు నిలబడలేరు. (ఏక్ ఘలతికా ఇజాలహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 208)

# " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే గొప్ప ప్రవక్త "

## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్హు రచనల నుండి సేకరణ:

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్ ఇలా తెల్పుచున్నారు:

ఈ పదాల (కౌసర్-నాఖిల్) యొక్క మొదటి అర్థమేమనగా, ప్రవకృత్వపు అద్భుతాలన్ని శ్రేష్టమైన స్థితిలో లభించడం. అధికముగా లభించడం. ఈ అంశానికి అంతము అనేది లేదు. దేవుడు తప్ప మరేవరు కూడ ఈ అంశాన్ని పూర్తి స్థాయిలో వివరించలేరు. కాని ఉదాహరణలతో కొన్ని విషయాలను నచ్చజెప్పవచ్చును. ఈ విషయంలో మనం అన్నింటి కన్న ముందు హుజూర్ (స) చేసిన వాగ్దానం ఏమిటి? అనే విషయాన్ని తెలుసుకోవాలి. ఎందుకనగా ఎవరివైన ప్రత్యేకతలను తెలుసుకోదలచినచో వారు చేసిన ప్రకటనను గూర్చి తప్పకుండా తెలుసుకోవలసి ఉంటుంది. ఉదా॥ ఒక వ్యక్తి మన వద్దకు వచ్చి నేను చాలా కండలు తీరిన ఉస్తాద్‌ను అని ప్రకటించుకున్నప్పుడు అతనిలో ఒక ఉస్తాద్‌కు ఉండవలసిన లక్షణాలు అన్ని ఉన్నాయా? లేవా? అని చూస్తాము. ఒకవేళ ఆ నిబంధనలు ఇతరుల కంటే ఎక్కువగా ప్రకటన చేసిన వ్యక్తిలో ఉన్నట్లు నిరూపితమైనచో వాస్తవానికి ఆ వ్యక్తియే చాలా కండలు తీరిన ఉస్తాదని నమ్మగలము. కాని ఒక వ్యక్తి వచ్చి నేను ఉస్తాద్‌ను అని ప్రకటించినప్పుడు, అందుకు నీలో ఏయే ఏయే ప్రత్యేకతలు ఉన్నాయని ప్రశ్నించినప్పుడు ఉదా॥ ఆ వ్యక్తి నేను కోడి గ్రుడ్లు ఎక్కువగా తింటాను అని సమాధానమిచ్చినచో ప్రతి ఒక్కరు అతడిని మూర్ఖుడని భావించును. లేదా అతడు నేను ఎక్కువ గుంజీలు ఎక్కువగా తీస్తాను అని సమాధాన మిచ్చినచో అందరు అతనిని చూసి నవ్వుకొంటారు. కాని ఒకవేళ అతడు నేను గొప్ప యోదుడిని అని తెల్పి, ఆ తరువాత నేను ఎక్కువ ఆహారాన్ని తింటాను, ఎక్కువ బరువులను మోయగలను, ఎన్నో రకాల శారీరక ఆసనాలను వేయగలను అని చెప్పినచో అప్పుడు అతడు నిజాన్నే చెప్పుతున్నాడని నమ్మగలము. అంతేగాని ఆ తరువాత నీకు కేంట్ తత్వం తెలుసునా? అని ప్రశ్నించము. ఒకవేళ మనం అతనిని నీకు కేంట్ తత్వం తెలుసునా? అని ప్రశ్నించినచో అందుకు అతడు వెంటనే తత్వంతో నాకే పని, నేను యోధుడను అని ప్రకటించుకున్నాను గాని తత్వవేత్తను అని ప్రకటించుకోలేదని బదులిచ్చును. కావున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నేను అందరి కంటే గొప్పవాడిని అని ప్రకటన చేసినప్పుడు వారు చేసిన ప్రకటన ఏమిటి? వారి వలే ఎవరెవరు ప్రకటనలు చేశారు?, వారి మధ్య పోటి నిర్వహించి , వాస్తవానికి వారు గొప్పవారా? కాదా? తెలుసుకుందాము అని మాత్రమే చూచెదము. కావున మనం ఈ దృష్టితోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏం ప్రకటన చేశారని పరిశీలించి చూసినచో పవిత్ర ఖుర్ఆన్ మనకు ఈ సూక్తిని గూర్చి తెల్పుతుంది:

**ఇన్నా అర్‌సల్‌నా ఇలైకుం రసూలన్ షాహిదన్ అలైకుం కమా అర్‌సల్‌నా ఇలా ఫిర్‌అవ్‌న రసూల**

అనగా: ఓ ప్రజలారా! మేము మీ వైపు ఒక వ్యక్తిని సందేశహరుడిగా పంపినాము. అతడే మీ పర్యవేక్షకుడు. ఆ సందేశహరుడు ఏ విధముగానైతే మేము ఫిర్‌అఔన్ వైపు మూసా (అలైహిస్సలాం)ను సందేశహరుడిగా పంపినామో అలాంటి వాడే. (ముజ్జమ్మిల్ :16).

ప్రపంచములో అవతరించిన ప్రవక్తలందరిలో ఎక్కువగా మూసా అలైహిస్సలాం పరంపరలో అవతరించిన ప్రవక్తలే ఎక్కువ పరిచయస్తులు. హజ్రత్ శ్రీకృష్ణుడు, హజ్రత్ శ్రీరామ చంద్రులు అలైహిముస్సలాముల ప్రవకృత్వమును ఇతర ముస్లిములు స్వీకరించరు. కేవలం మనమే విశ్వసించుతాము. కాని మన వద్ద వారి చరిత్ర సురక్షితముగా లేదు. వారు ఏం బోధించారు? అనే వాస్తవాలు మనకు తెలియవు. కేవలం భగవద్గీతను హజ్రత్ శ్రీకృష్ణుడి బోధనలు అని మాత్రము తెల్పుతారు. కాని అందులో కూడ సాధారణముగా యుద్ధాలను గూర్చి, చారిత్రాత్మక ఘట్టాలను గూర్చి మాత్రమే గలవు. వారు (అ) చేసిన ప్రకటనల గురించి అందులో ఎలాంటి సమాచారం లేదు. మొత్తానికి ఇస్రాయీల్ ప్రవక్తల గురించి చారిత్రాత్మక పరంగా కొంత మేరకు ఆధారాలు సురక్షితముగా ఉన్నాయి. వారి నాయకుడు హజ్రత్ మూసా (అ). అల్లాహ్ తాలా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశిస్తూ నీవు కూడ మూసా వంటి ప్రవక్తవే అని తెల్పినాడు. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాం కూడ హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి విశిష్టతలు కల్గినటు వంటి ప్రవక్తయే. కావున ఇప్పుడు హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఎలాంటి అద్భుతాలను కల్గిన ప్రవక్తుత్వం లభించినదో అంతకంటే ఎక్కువ అద్భుతాలను కల్గిన ప్రవక్తుత్వం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినదని నిరూపించినచో నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కౌసర్ లభించినదని నిరూపించబడుతుంది. ఎందుకనగా దేవుడు కేవలం హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే కోవకు చెందిన ప్రవక్తలు అని గాని, వారి (స) అద్భుతాలు హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి అద్భుతాలతో పోలి ఉండునని ఎక్కడ చెప్పలేదు. అల్లాహ్ తాలా ఇన్నా ఆఅతైనాక అల్ కౌసర్ అని మాత్రమే చెప్పాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి స్థానం నిశ్చయముగా ఇతరలకంటే గొప్పది. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాంకు లభించిన అద్భుతాలు కూడ వారి (స)కి లభించాయి. మరల అంతకు మించి లభించాయి. ఇప్పుడు మనం హజ్రత్ మూసా (అ) విషయంలో జరిగిన గొప్ప గొప్ప అద్భుతాలను చూద్దాం. ఆ తరువాత వాటిని హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాలతో పోల్చి చూద్దాం. తద్వారా అల్లాహ్ తాలా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏ విధముగా కౌసర్‌ను అనుగ్రహించాడో తెలుసుకోవచ్చును. ఈ విషయంలో మనం హజ్రత్ మూసా అలైహిస్సలాం జీవిత కాలంను పరిశీలించినచో మనకు ఈ క్రింది విషయాలు తెలుస్తాయి.

(1) హజ్రత్ మూసా అలైహిస్సలాం దైవగ్రంథాన్ని వ్యాపింప జేయడం మరియు ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని నేర్పించుట కొరకు అవతరించ బడ్డారు. ప్రాపంచిక విజ్ఞానం ఈ కార్యనిర్వాహణలో చాలా దోహద పడుతుందనే విషయం ఇక్కడ స్పష్టమవుతుంది. విద్యావంతులు విద్యను బోధించుట చాలా తేలికైన పని. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం ప్రవక్తగా అవతరించు సమయానికి చదువుకొని ఉన్నారు. పవిత్ర ఖుర్ఆన్ మరియు తౌరాత్ రెండు గ్రంథాల ద్వారా మనకు ఈ విషయం తెలుస్తుంది. అనగా హజ్రత్ మూసా అలైహిస్సలాంను ప్రవక్తగా అవతరించినప్పుడు వారికి ప్రాపంచిక ఆయుధం అందుబాటులో ఉండెను. అనగా వారు చదువుకున్నారు. ఎంతో ఉత్తమముగా తమ బాధ్యతను నెరవేర్చగలరు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై దైవ వాణి అవతరించడం ప్రారంభించనప్పుడు వారు నిరక్ష్యరాసులు. వారు నిరక్ష్యరాసులు అయినా కూడ వారు హజ్రత్ మూసా అలైహిస్సలాం కన్న ఎక్కువ విజయాలను సాధించారు. హజ్రత్ మూసా అలైహిస్సలాం పైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి ఒక గొప్ప విశిష్టత ఇది.

(2) హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయ బద్ధమైన సమాజం కొరకు అవతరించబడ్డారు. వారు ఈజిప్టులో అవతరించిన కాలంలో ఈజిప్టుల జాతి అత్యున్నతమైన ఖ్యాతిగడించిన జాతిగా పేర్కొనబడేది. పైగా

ఇస్రాయీలీల జాతి కూడ వారితోనే కలసి మెలసి ఉండేది. కావున ఇస్రాయీలీల జాతి కూడ సాంప్రదాయ బద్ధమైన, విద్యావంతమైన జాతిగా కొనసాగేది. సాంప్రదాయ బద్ధమైన జాతికి ధార్మిక విజ్ఞానంను నేర్పించడం చాలా సులువైన పని. వారిలో వ్యవస్థను ఏర్పాటు చేయడం, వారిలో సామాజిక దృక్పథాన్ని పెంపొందించడం ఇతరుల కన్న సులువైన పని. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయ రహిత, పూర్తిగా ప్రాపంచిక విజ్ఞాన రహితమైన సమాజంలో అవతరించారు. ఈ క్రమంలో హజ్రత్ ఉమర్ రజి కాలంలో జరిగిన ఒక ఘటనను వివరించెదను. ముసల్మానులు ఈరాన్ రాజరికంతో యుద్ధం చేయుచున్నప్పుడు ఒకసారి కిస్రా తన ఆస్థాన పండితులకు " మీరు ముసల్మానులను నావద్దకు తీసుకరమ్ము. మీరు వారితో చక్కగా వ్యవహరించడం లేదని అర్థమవుతుంది. కావున నేను వారికి ధనమును ఇచ్చెదను. ఫలితముగా వారు సంతోషంతో యుద్ధంను వీడి వెళ్ళిపోవుదురు" అని సలహా ఇచ్చెను. ఈ క్రమంలోనే ఇస్లామీయ సైన్యానికి నాయకత్వం వహిస్తున్న జనరల్‌కు "మీ బృందాన్ని నా వద్దకు పంపించగలవు" అని కిస్రా సందేశాన్ని పంపించెను. ఆ బృందం రాజమందిరంలోకి చేరుకోగానే వారితో కిస్రా " మీరు అడవి మనుషులు, మృతజీవరాసులను భుజించేవారు మరియు పేద తిని బ్రతుకేవారు. మీకు రాజరికాలతో ఏం పని? అని ప్రశ్నిస్తూ, నేను మీకు డబ్బులు ఇస్తాను. మీరు మీ గృహాలకు వెళ్ళి ఆ డబ్బును ఖర్చుచేసుకుంటూ ఇళ్ళలో ప్రశాంతముగా కూర్చోండి. ఒకవేళ మీరు యుద్ధాన్ని వీడి ఇంటికి వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నచో నేను మీ ప్రతి నాయకునికి రెండు అష్రఫీలు (రూపాయలు) ప్రతి సైనికునికి ఒక అష్రఫీ (రూపాయి) ఇస్తానని ప్రమాణం చేస్తున్నాను అని హేళనగా మాట్లాడెను. కిస్రా తన అభిప్రాయాన్ని వినిపించిన తరువాత ఒక అనుచరుడు (రజి) ఆ బృంద నాయకుడిగా వ్యవహరిస్తున్నందున వారు సమాధానముగా ఇలా అన్నారు: మీరు చెప్పినది నిజమే. నిజానికి మేము అలాగే జీవించే వారము. మేము మృగాళవలే జీవించేవారము, మృతజీవరాసులను భుజించేవారము, పేడను కూడ తినేవారము, అనాథల పట్ల చెడుగా వ్యవహరించే వారము. మేము మా తండ్రులు విడాకులు ఇచ్చిన అన్య భార్యలను వివాహం చేసుకునేవారము. మాలో ఇలాంటి లోపాలు ఎన్నో ఉండేవి. కాని అల్లాహ్ తాలా మావైపు ఒక సందేశహరుడిని పంపినాడు. వారిని మేము విశ్వసించాము. కావున నేడు మా స్థితిగతులు గత స్థితిగతులకు పూర్తి భిన్నముగా ఉన్నాయి. ఇప్పుడు మేము ఇలాంటి ఆశలకు అమ్ముడు పోయేవారము కాదు. మా మధ్య, మీ మధ్య యుద్ధం ప్రారంభమైనది. దీని పరిష్కారము యుద్ధ మైదానంలోనే జరుగును. అంతేగాని అష్రఫీలు గాని మరేవిధమైన ఆశాలతో పరిష్కారము కాదు. మేము మీ సైన్యాన్ని హతమార్చేదము లేదా ఆ యుద్ధంలోనే మేము వీరమరణం పొందెదము అని సమాధానము ఇచ్చారు. అందుకు చక్రవర్తి తన సైనికునితో వెళ్ళి ఒక బస్తా నిండా మట్టిని నింపుకొని రమ్ము అని ఆదేశించెను. ఆ సైనికుడు వెళ్ళి ఒక బస్తాలో మట్టిని నింపుకొని వచ్చెను. కిస్రా ఆ అనుచరుడిని " కొంచం ముందుకు రా" అని పిలిచెను. అందుకు ఆ అనుచరుడు ముందుకు వచ్చెను. వెంటనే ఆ చక్రవర్తి ఆ మట్టిబస్తాను అతని నెత్తిపై పెట్టుము అని ఆదేశించెను. ఆ అనుచరుడు తిరస్కరించ వచ్చును. కాని ఎంతో వినయంతో ముందుకు వంగిపోయెను. అలా ఆ బస్తాను తలపై ఎత్తుకొనెను. అప్పుడు కిస్రా " వెళ్ళిపోండి, నేను మీకు ఏమి ఇవ్వడానికి సిద్ధముగా లేను. ఈ మట్టినే మీపై పోస్తున్నాను" అని హేళనగా పలికెను. ఆ అనుచరుడు పరుగు పరుగునా అక్కడి నుండి బయటికి వస్తూ తన మిత్రులతో " పదండి! చక్రవర్తి తన స్వహస్తాలతో ఈరాన్ రాజ్యమును మనకు అప్పగించాడు. " అని అనెను. ఆ చక్రవర్తి విగ్రహారాధకుడు. విగ్రహారాధకులు అనుమానంను కల్గి ఉంటారు. అతడు ఆ అనుచరుడి పదాలను విని కంపించి పోయెను. వెంటనే తన ఆస్థాన సైనికులకు " పరుగెత్తి వారిని వెనుకకు తీసుకొని రండి! " అని ఆదేశించెను. కాని అప్పటి వరకే వారు గుర్రాలపై స్వారి చేస్తూ చాలా దూరము వరకు వెళ్ళిపోయారు. మొత్తానికి హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయబద్ధమైన జాతిలో, ప్రాంతంలో తమ ప్రవక్తృత్వ బాధ్యతలను నిర్వర్తించారు. ఆయా జాతుల పురాతన కట్టడాల ద్వారా ఈ విషయం మనకు తెలుస్తుంది. ఆ కాలం నాటి భవనాల ముందు నేటి భవనాలకు ఎలాంటి ప్రాధాన్యతే లభించదు. శాస్త్రీయ పరంగా చూసిన కూడ వారు ఆ కాలంలోనే శవాలకు మసాలాలు పూసి భద్రముగా దాచిపెట్టేవారు. నేడు వాటిని చూసినచో సజీవంగానే ఉన్నారని అనిపిస్తుంది. ఆ మమ్మీలను నేను కూడ చూశాను. ఆ శవంపై నుండి వస్త్రాన్ని తీసి చూసినచో ఇప్పటికి కూడ ఒక వ్యక్తి నిద్రిస్తున్నట్లుగా అనిపిస్తుంది. సన్నగా మాత్రమే కనిపిస్తాడు. యురోపియన్‌లు నేటికి అలా భద్రపర్చడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. కాని ఈ విషయంలో వారు సఫలీకృతులు కాలేక పోయారు. అందువలన వారు ఆ మమ్మీల నుండే మసాలాలు తీసి నేటి కాలపు శవాలకు పూసి వాటిని ఒక స్థాయి వరకు భద్రపర్చుటలో విజయం సాధించారు. అయినా కూడ వారికి ఆ మసాలాలు కేవలం 10 నుండి 12 సంవత్సరాల వరకే పని చేస్తున్నాయి. కాని ఈజిప్ట్ శవాలు మాత్రం వేలాది సంవత్సరాల నుండి భద్రముగా ఉన్నాయి. 3400 సంవత్సరాల కంటే పూర్వపు శవాలు కూడ నేటికి భద్రముగానే ఉన్నాయి. ఇది ఎంత గొప్ప అభివృద్ధియో చూడండి. ఆ అభివృద్ధికి నేటి కాలపు జాతులు కూడ పోటి పడలేక పోవుచున్నాయి. పైగా ఈజిప్టలు బంగారు అభరణాల తయారి విషయంలో చాలా నైపుణ్యతను సాధించినవారు. ఆ నైపుణ్యతే వారి అభివృద్ధికి ఒక స్పష్టమైన సంకేతము. కావున ఈజిప్టీయులతో ఉన్నవారు కూడ ఎంతటి సాంప్రదాయ బద్ధముగా, ప్రగతిని సాధించినవారై ఉంటారో దీనిని బట్టే అర్థం చేసుకోవచ్చును. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం సాంప్రదాయ బద్ధమైన, ప్రాపంచిక విజ్ఞానంలో ప్రగతి సాధించిన జాతిలో పని చేశారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల్లులను కూడ గౌరవించ లేనటు వంటి మరియు తండ్రుల ఇతర భార్యలను వివాహ మాడునట్టి. ఇలాంటి అనేక లోపాలు ఉన్నటు వంటి జాతిలో అవతరించారు. అయినా కూడ వారు (స) తమ బాధ్యతలో విజయం సాధించారు. హజ్రత్ మూసా అలైహిస్సలాంను మించిన విజయాన్ని సాధించారు.

(3) హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ప్రవక్తృత్వం లభించినప్పుడు వారు (అ) అల్లాహ్ తాలాతో ఇది చాలా పెద్ద బాధ్యత. నా ఒక్కడితో పూర్తి కాదు. కావున నాకు సహాయకునిగా మరొకరిని నియమించుమని వేడుకొనెను. ఆపై వజ్అల్ల్లి వజీరన్ మిన్ అహ్లి (తహా:2) ఆ సహాయకుడు కూడ నా బంధుమిత్రులలో నుండే కావాలి అని వేడుకొనెను. హజ్రత్ మూసా అలైహిస్సలాం భావనలను చూడండి. అల్లాహ్ తాలా వైపు నుండి ప్రవక్తృత్వ స్థానమును అనుగ్రహించినప్పుడు నేను ఈ పనిని చేయలేను అని తెలిపెను. దేవుడు మూసా అలైహిస్సలాంకు ఒక పనిని అప్పగిస్తాడు. కాని మూసా అలైహిస్సలాం నేను ఆ పనిని చేయలేను అని సమాధానమిస్తాడు. ఇది ఒక విధేయత అని మనం అర్థం చేసుకుంటాము. కాని విధేయతకు కూడ ఒక హద్దు ఉంటుంది కదా!. నీవు ఫిర్ఔన్ వద్దకు వెళ్ళుము అని పదే పదే అల్లాహ్ తాలా మూసా అలైహిస్సలాంను ఆదేశించగా, తౌరాత్ ద్వారా తెలియునదేమనగా మూసా అలైహిస్సలాం సమాధానముగా తిరస్కరిస్తూనే ఉండేవారు. ఆ తరువాత వారు తనకు ఒక సహాయకుడు కావాలని విన్నవించుకోవడం. ఆ సహాయకుడు కూడ తన కుటుంబీకులలో నుండే కావాలని కోరడం జరిగింది. వీటి ద్వారా తెలియునదేమనగా అల్లాహ్ తాలా ఆదేశించిన తరువాత కూడ మూసా అలైహిస్సలాం ప్రాపంచిక పరమైన సహాయాన్ని ఆశించారు. అందుకు భిన్నముగా చూసినచో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంపై ఎంతో సుధీర్ఘ కాలం తరువాత అవతరించారని తెలుస్తుంది. (మూసా అలైహిస్సలాం సమీప కాలంలోనే అవతరించెను. అనగా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ ఇస్‌హాఖ్ అలైహిస్సలాం, హజ్రత్ యాకూబ్ అలైహిస్సలాం, హజ్రత్

యూసూఫ్ అలైహిస్సలాం, ఇలా అనేక మంది ప్రవక్తల పరంపర కొనసాగింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాంల కాలం తరువాత 2500 సంవత్సరాలకు అవతరించెను. ఈ మధ్య కాలంలో ఏ ఒక్క ప్రవక్త కూడ వారి జాతిలో అవతరించలేదు.) అయినా కూడ వారి ఘనతను చూడండి. వారి వద్దకు దేవదూత వస్తాడు. అతడు ఇఖ్రాఅ అని పలికెను. అనగా నీవు చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా అనా బి ఖారిఇన్ అని అనగా నాకు చదవడం వ్రాయడం రాదు అని సమాధానం ఇస్తారు. దీని అర్థం అక్కడ ఏదైన పుస్తకంను చదవడం కాదు. ఈ పుస్తకం చదువుము అని అనడానికి జిబ్రాయీల్ అలైహిస్సలాం వద్ద ఎలాంటి పుస్తకము లేకుండెను. ఒక వ్యక్తి ఎలాంటి పుస్తకం లేకుండా వచ్చి చదువుము అని కోరినచో " నేను చెప్పినది చెప్పినట్లు చదువుము" అనునది దాని అర్థం. దేవదూతలు హుజూర్ (స)ను చదువుము అని అన్నప్పుడు దాని అర్థం ఏమిటనగా, ఓ వ్యక్తి! (ఆ సమయంలో వారు ప్రవక్త కాదు) నేను ఉచ్చరిస్తున్న పదాలను నీవు కూడ ఉచ్చరించుము. కాని హుజూర్ (స) మా అనా బి ఖారిఇన్ అనగా నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. దీనిని వినయం అంటారు. నాకు ఒక పెద్ద బాధ్యతను అప్పగిస్తున్నారు అనే విషయాన్ని హుజూర్ (స) అర్థం చేసుకున్నారు. అందుకే అల్లాహ్ తాలా చాలా వైభవోపేతుడు, నేనొక అల్పదాసుడిని, బహుశా నేను ఆ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చలేక పోవచ్చును అని భావించి నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. దేవదూత మరల ఇఖ్రాహ్ చదువుము అని అనెను. అందుకు హుజూర్ (స) మరల మా అనా బి ఖారిఇన్ అనగా నాకు చదవడం, వ్రాయడం రాదు అని సమాధాన మిచ్చారు. మరల మూడవ సారి ఆ దేవదూత ఇఖ్రాహ్ అని అనెను. అప్పుడు హుజూర్ (స) చదవడం ప్రారంభించారు. ఇది వినమ్రత. మూసా అలైహిస్సలాం వలే వారు పదే పదే తిరస్కరించలేదు. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ బాధ్యతను నాకే అప్పగించుటకు సిద్ధముగా ఉన్నాడని భావించిన తరువాత ఆ ఆదేశాన్ని వెంటనే అమలు పర్చారు. ఇకపై వ్యతిరేకించినచో అగౌరవము అనబడుతుందని భావించెను. ఆ తరువాత నాకు ఒక సాహాయకుడు కావాలని విన్నవించుకోలేదు. ఈ బాధ్యతను నేను ఒక్కడినే నిర్వర్తించాలని అల్లాహ్ తాలా కోరుకున్నప్పుడు నేను ఒక్కడినే ఈ బాధ్యతను నిర్వర్తిస్తాను అని భావించారు. ఇది వారిలో ఉన్నటు వంటి గొప్పతనం. ఈ గొప్పతనం వారి స్థాయిని ప్రత్యేకముగా సూచిస్తుంది. మూసా అలైహిస్సలాంకు ఒక చిన్న పని అప్పగించినందుకే ఒక సహాయకుడు కావాలని విన్నవించుకొనెను. కాని హుజూర్ (స)కు అంతకన్న ఎన్నో రెట్లు ఎక్కువ బాధ్యత అప్పగించినప్పటికి నేను ఒక్కడినే ఆ బాధ్యతను చేపట్టెదను అని సమాధానమిచ్చెను. అలా వారు ఎంతో విజయవంతముగా ఆ బాధ్యతను చేపట్టారు. హజ్రత్ మూసా అలైహిస్సలాంపై హుజూర్ (స) కు లభించిన గొప్ప విశిష్టత ఇది.

(4) హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ దేశం నుండి వలస వెళ్ళినప్పుడు ఫిర్ఔన్ వారిని వెంబడించాడు. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా కూడ ఈ విషయం నిరూపితమవుతుంది. వారి జాతి చాలా భయాందోళనలకు గురైనది. ఇక ఫిర్ఔన్ చేతిలో బంధీలు కావడం తథ్యం అని భావించారు. ఈ క్రమంలోనే వారు గట్టిగా అరుస్తూ హజ్రత్ మూసా అలైహిస్సలాంతో ఇన్నా లముద్‌రకూన్ (షుఅరహ్:4) అనగా ఓ మూసా! మనం పట్టుబడ్డాము అని పలికిరి. అప్పుడు మూసా అలైహిస్సలాం వారితో కల్లా ఇన్న మ ఇఅ రబ్బి సయహదీన్ (షుఅరహ్:4) అనగా అలా ఎన్నడు జరుగదు. దేవుడు నా వెన్నంటి యున్నాడు. అతడే మనలను శత్రువుల దాడుల నుండి రక్షించును అని సమాధానమిచ్చెను. చూసినచో అలాగే జరిగింది. అల్లాహ్ తాలా మూసా అలైహిస్సలాంను అనుచరులతో సహా కాపాడినాడు. ఫిర్ఔన్‌ను సైన్యంతో పాటు సమద్రంలో ముంచివేశాడు.

అదే విధముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు మక్కా నుండి బయలు దేరి సూర్ అనే గుహలో ఆశ్రయం పొందినప్పుడు శత్రువులు ఒక అనుభవజ్ఞుడైన పాదాచారి ఆధ్వర్యంలో హుజూర్ (స)ను అన్వేషిస్తూ అన్వేషిస్తూ నేరుగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు తల దాచుకున్న ఆ గుహా ముఖ ద్వారం వద్దకు చేరుకున్నారు. అప్పుడు అ వ్యక్తి మక్కావారితో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇక్కడే దాక్కొని యున్నాడు. ఒకవేళ అతడు ఈ గుహలో లేనిచో ఇక ఆకాశంపైకి వెళ్ళి ఉంటాడు అని సమాధానమిచ్చెను. ఆ సమయంలో శత్రువులు ఎంత దగ్గరలో ఉన్నారనగా వారిని చూసి హజ్రత్ అబూబకర్ రజి భయభ్రాంతులకు గురై, ఓ రసూలుల్లాహ్! శత్రువులు మనకు చాలా దగ్గరిలో ఉన్నారు. ఒకవేళ వారు క్రిందికి ఒంగి చూసినచో వారికి మనం కనిపించెదము అని అందోళనను వ్యక్తపర్చెను. అప్పుడు హుజూర్ (స) వారికి ధైర్యం చేబుతూ అబూబకర్ ఎందుకు భయపడుతావు?. ఇన్నల్లాహ మఅనా (తౌబహ్:6) అనగా అల్లాహ్ తాలా మనతో ఉన్నాడు, అతడు మనకు సహాయాన్ని అందిస్తాడు. అని అన్నారు. కావున శత్రువులు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్న చోటికి చేరుకున్నప్పటికి నిరాశ నిస్పృహాలతోనే వెను దిరిగి వెళ్ళిపోయారు. హుజూర్ (స) ను పట్టుకోవడంలో విఫలులైనారు. ఒక విధముగా చూసినచో హజ్రత్ మూసా అలైహిస్సలాం కూడ అల్లాహ్ తాలా నా వెంట ఉన్నాడు. అతడే మనకు సహకరించును అని అన్నారు. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అల్లాహ్ తాలా మన వెంట ఉన్నాడు. అతడు మనకు సహాయంను అందించును అని తెల్పినారు. కాని ఇక్కడ ఆలోచించ వలసిన విషయమేమనగా, హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి శత్రువులు వినాశనమైన విధానంను చూసినచో శత్రువులు నేటికి చెప్పుకునే విషయం ఏమిటనగా, మూసా అలైహిస్సలాం మరియు వారి జాతి వారు సముద్రంలోని నీరు వెనుకకు వెళ్ళినప్పుడు సముద్రపు అంచునుండి తప్పించుకొని వెళ్ళిపోయారు. కాని ఫిర్ఔన్ మరియు అతని సైన్యం వారిని వెంబడిస్తున్నప్పుడు సముద్రపు నీరు అలల రూపంలో ముందకు వచ్చింది. ఫలితముగా వారు మునిగి చనిపోయారు. ఇందులో మహిమ ఎక్కడ ఉన్నది?. అని ప్రశ్నిస్తుంటారు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ఏ విధముగా కాపాడిననాడో చూడండి. శత్రువులు హుజూర్ (స) అడుగుల గుర్తులను కనిపెట్టుకుంటూ సూర్ గుహ వరకు చేరుకున్నారు. అయినా కూడ వారు హుజూర్ (స)ను చూడలేక పోయారు. నిజానికి అతడు వారి నమ్మకమైన పాదాచార అన్వేషకుడే. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయముగా ఈ గుహలోనే దాక్కొని యున్నాడు. ఒకవేళ ఇక్కడ లేనిచో ఆకాశంపైకి వెళ్ళి ఉండవచ్చును అని సమాధానమిచ్చాడు. అతడు అంత ఖచ్చితముగా తెల్పినప్పటికి కూడ వారికి క్రిందికి ఒంగి చూసే భాగ్యము లభించలేదు. అలా వారు నిరాశ నిస్పృహాలతో తిరిగి వెళ్ళిపోయారు.

ఆ తరువాత రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొని బంధించి తెచ్చిన వారికి వంద ఒంటెలను బహుమానంగా మక్కావారు ప్రకటించారు. ఫలితముగా అంత పెద్ద బహుమానమును పొందుటకు మక్కాకు చెందిన ఖురైష్‌లు అరబ్ దేశపు నలు దిక్కులకు పరుగులు తీయడం ప్రారంభించారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి చిక్కినచో వంద ఒంటెలు బహుమానముగా లభిస్తాయని, కుటుంబ పరిస్థితులు ఆర్థిక పరంగా చక్కదిద్దుకుంటాయని అనేకులు భావించారు. వంద ఒంటెలు ఆ కాలపు దృష్ట్యా చాలా పెద్ద బహుమానం. నేటికి కూడ ఇది చాలా పెద్ద బహుమానమే అనబడుతుంది. నేడు కూడ నేరస్తులను పట్టుకోవడం కోసం ప్రభుత్వం వారు 5 నుండి 10 వేల రూపాయాల వరకు బహుమానాలను ప్రకటిస్తూ ఉంటుంది. ఒకవేళ ఆ వంద ఒంటెల విలువను ఆ కాలం దృష్ట్యా చూచినను సుమారు 60 నుండి 70 వేల రూపాయల

బహుమనం అవుతుంది. మొత్తానికి ఇదొక పెద్ద బహుమానం. కావున ఆ బహుమానాన్ని పొందుటకు అనేకులు అన్వేషణలు ప్రారంభించారు. ఆ క్రమంలోనే ఒక వ్యక్తి కూడ అనుకోకుండా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా మునవ్వర ప్రాంతానికి వెళ్ళుచున్న మార్గంలో బయలు దేరాడు. ఆ వ్యక్తి దూరం నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి, ఇక వారిని పట్టుకుంటాను, బహుమతిని పొందుతాను అని భావించుకొనెను. అలా ఆ వ్యక్తి హుజూర్ (స) సమీపంనకు చేరుకునే లోగా ఒక్కసారిగా అతని గుర్రము త్రుళ్ళి పడిపోవడం, దాని ముందు కాళ్ళు మోకాళ్ళ వరకు ఇసుకలోకి దిగిపోవడం జరిగాయి. అతడు వెంటనే అరబ్ సాంప్రదాయము ప్రకారముగా తన బాణమును తీసుకొని అంజనం వేసి ముందుకు వెళ్ళాలా? లేదా? అని పరీక్షించుకొనెను. ఆ అంజనంలో ముందకు వెళ్ళకూడదని వచ్చింది. కాని వంద ఒంటెల బహుమానం. వదులు కోలేక పోయాడు. అందుకే మరల వెంబడించడం ప్రారంభించాడు. కాని ఈ సారి గుర్రం మరల పొత్తి కడుపు వరకు ఇసుకలో దిగిపోయింది. ఫలితముగా అతడు చాలా భయబ్రాంతులకు గురై ఏదో ఒక అద్భుత మహిమ వారికి తోడు గలదని భావించెను. అందుకే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఎంతో వినయంగా " నేను ఆభయంను కోరుచున్నాను. మీరు దేవుని సత్యప్రవక్త అని నేను విశ్వసించు చున్నాను. మీరు దేవుని సత్య ప్రవక్త కావున ఏదో ఒక రోజున మీరు తప్పకుండా విజయాన్ని సాధిస్తారు. కావున మీరు ఒక కాగితంపై నాకు అభయ పత్రంను వ్రాసి ఇవ్వండి. తద్వారా దేవుడు మీకు విజయం ప్రసాధించిన తరువాత నాకు రక్షణ లభించును" అని అభ్యర్థించెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే అబూబకర్ రజిను ఆదేశించారు. అందుకు వారు " అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని చేకూర్చిన తరువాత ఈ వ్యక్తితో ఉత్తమముగా వ్యవహరించ వలెయును " అని వ్రాసి ఇచ్చారు. ఈ విధముగా చూసినచో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాం వలే ఈ సందర్భం ఒక్కసారి మాత్రమే ఎదురవ్వలేదు. వారి విషయంలో రెండు సార్లు శత్రువులు హుజూర్ (స)ను పట్టుకొనుటకు ప్రయత్నించారు. కాని రెండు సార్లు విఫలం చెందారు. పట్టుకోలేక పోయారు. ఫిర్ఔన్ తన సైన్యంతో హజ్రత్ మూసా అలైహిస్సలాంను వెంబడించినప్పుడు అతడు మూసా (అ)ను చూశాడు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులు హుజూర్ (స) ఉన్నటు వంటి ప్రదేశానికి చేరుకున్న కూడ హుజూర్ (స)ను చూడలేక పోయారు. రెండవ సారి శత్రువు హుజూర్ (స)ను పట్టుకొనుటకు ప్రయత్నించినప్పటికి, అప్పుడు కూడ పట్టుకోలేక పోయాడు. పట్టుకోవడంలో విఫలుడు కావడమే గాకుండా వారి వైభవాన్ని స్వీకరించడం జరిగింది. హజ్రత్ మూసా అలైహిస్సలాం శత్రువైన ఫిర్ఔన్‌కు దేవుడు ఫిర్ఔన్ సముద్రంలో మునుగుచుండగా కనిపించాడు. ఈ విషయమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా గలదు. ఫిర్ఔన్ మునిగిపోవడం ప్రారంభించగానే అతడు వెంటనే నేను మూసా మరియు హారూన్‌ల దేవున్ని విశ్వసిస్తున్నాను అని అంగీకరించెను. అందుకు సమాధానముగా అల్లాహ్ తాలా "నీవు నీ అంతిమ ఘడియలలో విశ్వసించావు. కావున నీకు మరణం నుండి మోక్షం లభించదు. కాని నీ పార్థివ దేహాన్ని కాపాడుతాను. తద్వారా ఇతరులకు గుణపాఠం లభిస్తుంది " అని తెలిపెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొనుటకు ప్రయత్నించిన శత్రువు ప్రాణాలతో ఉండడమే గాకుండా అతడు తన జీవితంలోనే మీరు దేవుని సత్య ప్రవక్త అని అంగీకరించాడు. పైగా అతడు దేవుడు మీకు విజయాన్ని చేకూర్చినప్పుడు నా పట్ల మంచిగా వ్యవహరించగలరని హుజూర్ (స)తో ఒక అభయ పత్రంను కూడ వ్రాయించుకున్నాడు. అల్లాహ్ తాలా కూడ అతనిని హుజూర్ (స)కు విజయం లభించువరకు సజీవంగానే ఉంచాడు. ముసల్మానులు వారితో ఎంతో ఉత్తమముగా వ్యవహరించారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాంపై లభించినటు వంటి ఈ ప్రాధాన్యత ఎంత గొప్పదో చూడండి.

(5) హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇరువురి మధ్య ఉన్నటు వంటి భేదం ఏమిటనగా, హజ్రత్ మూసా అలైహిస్సలాం శత్రువులు వినాశనం చెందిన తరువాత కూడ వారి ప్రాంతంపై వారికి ఆధిక్యత చేకూరలేదు. నిస్సందేహముగా కొందరు మూర్ఖులు తరువాత కాలంలో హజ్రత్ మూసా అలైహిస్సలాంకు వారి ప్రాంతంపై ఆధిక్యత లభించినదని ప్రచారం చేస్తుంటారు. ఒక సూక్తి భావాన్ని తప్పుగా పేర్కొనుచూ ఈ ఫలితాన్ని వెల్లడిస్తున్నారు. కాని వాస్తవానికి అందుకు సరైన అధారము ఎక్కడ లభించదు. ఖుర్ఆన్ నుండి గాని, బైబిల్ నుండి గాని నిరూపించబడలేదు. కేవలం మాటలకే వారికి ఈజిప్ట్‌పై విజయం లభించింది అని అంటూ ఉంటారు. చెప్పినంత మాత్రమున ఏం పోతుంది?. వాస్తవమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినట్లుగా తరువాత వారు అడువులలో తిరుగతూ ఉండేవారు. వారు చేరుకోవలసిన లక్ష్యయాన్ని చాలా కాలం వరకు కూడ చేరుకోలేక పోయారు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి శత్రువులు ఓడిపోయినప్పుడు హుజూర్ (స) వారి ప్రాంతంపై కూడ విజయాన్ని సాధించారు. ఇది వారికి హజ్రత్ మూసా అలైహిస్సలాం పై లభించినటు వంటి గొప్ప ప్రాధాన్యత.

(6) హజ్రత్ ముసా అలైహిస్సలాంతో వారి జాతివారు **ఇజ్‌హబ్ అంత వ రబ్బుక ఫఖాతిలా ఇన్నా హాహునా ఖాఇదూన్ (మాఇదా:4).** అని సమాధానమిచ్చారు. అందుకు అల్లాహ్ తాలా " ఓ మూసా! నీ జాతి వారు చాలా అవమానకరముగా వ్యహరించారు. ఆ అవమానం వలన నేను మీతో చేసిన విజయాన్ని మీకు చేకూర్చడం లేదు. వెళ్ళుము! 40 సంవత్సరాల వరకు మీరు అడువులలో ఏ పని లేకుండా తిరుగుతూ ఉండుము. అలాగే మీ పాపాములకు క్షమాపణలు యాచించుకొనుము. అప్పుడే అల్లాహ్ మిమ్ము క్షమించును " అని తెలిపెను. కావున హజ్రత్ మూసా అలైహిస్సలాం జాతి వారు 40 సంవత్సరాల వరకు అడువులలో తిరుగుతూ ఉన్న తరువాత కిన్ఆన్ అనే ప్రాంతం వారికి లభించింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు మాత్రం హుజూర్ (స) మృతి చెందిన 12 సంవత్సరాలకే ప్రపంచములోని అత్యధిక రాజ్యాలపై విజయం లభించినది. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాంపై లభించిన గొప్ప ప్రాధాన్యత ఇది.

(7) మరొక ప్రత్యేక విశిష్టత ఏమిటనగా: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ మూసా అలైహిస్సలాం కు భిన్నముగా లభించిన మరో ప్రాధాన్యత ఏమిటనగా: హజ్రత్ మూసా అలైహిస్సలాం పరంపర అంతమైపోయింది. కాని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరంపర అంతమైపోలేదు. మూసా అలైహిస్సలాం పరంపర హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలం వరకు కొనసాగిన విషయంలో ఎలాంటి అనుమానం లేదు. ఒక విధముగా చూసినచో ఆ పరంపర హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు కొనసాగింది. కాని నామ మాత్రముగా మాత్రమే. వాస్తవానికి హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందిన కొన్ని సంవత్సరాలకే హజ్రత్ ఈసా అలైహిస్సలాం హజ్రత్ మూసా అలైహిస్సలాం కంటే గొప్పవారని ప్రచారం చేయడం ప్రారంభించారు. అంతకు మించి వారిని దేవుని కుమారుడిగా కూడ ప్రకటించారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరంపర మాత్రం ఎన్నటికి అంతరించిపోదు. ప్రళయకాలం వరకు కొనసాగుతూనే ఉంటుంది.

(8) హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి చివరి ఖలీఫా అనగా మసీహ్ నాస్రీ అనగా క్రైస్తవులు వారిని తిరస్కరించారు. పైగా హజ్రత్ మూసా అలైహిస్సలాం గొప్పతనాన్ని ఖండించారు. అందుకు కారణం హజ్రత్ ఏసుక్రీస్తు (అ) నోటి ద్వారా కొన్ని పరిపరి అర్థాల పదాలు

వెలువడినాయి. అందుకే క్రైస్తవులు మోసపోయారు. అలా వారు హజ్రత్ మూసా (అ)ను వదిలి వేసినారు. కాని మన జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ (స) పరంపర యొక్క చివరి ఖలీఫా అయినను వారు (అ) ఇలా పేర్కొన్నారు.

వో హై మై చీజ్ క్యాహుం బస్ ఫైసల యహీ హై!

అనగా నాకు అభించినటు వంటి మహిమలు అన్నియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికం వలనే లభించాయి. అంతేగాని నేను వారికి పోటీగా అని భావించకుము. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చి వారు తనకు తానే దైవ కుమారుడిగా ప్రకటించు కున్నారు అని ప్రచారం గలదు. కాని మన జమాఅత్ స్థాపకులు మరియు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి ఖలీఫా ఎంతో వినయంగా, గౌరవంతో ఇలా తెల్పినారు:

వో హై మై చీజ్ క్యాహుం బస్ ఫైసల యహీ హై!

అనగా, నాకు నా ప్రియతమ నాయకుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎలాంటి పోలిక లేదు. నేను వారి శిష్యుడను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక పద్య పంక్తి గలదు. దానిపై ప్రజలు అభ్యంతరాలు తెల్పుతుంటారు. కాని మాకు మాత్రం అందులో నుండి అస్వాధం లభిస్తుంది.

ఇబ్నే మరియం కే జికర్ కో చోడ్ దో
ఉస్‌సే బెహ్‌తర్ గులామే అహ్మద్ హై

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను తాము మరియమ్మ కుమారుడైన ఏసుకన్న గొప్పవాడినని తెల్పుకున్నారు అని ఈ పద్యంపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తపరుస్తుంటారు. వాస్తవానికి వారు తమను తాము మరియమ్మ కుమారుడైన ఏసుకంటే గొప్పవాడినని ఈ పద్య భావంతో తెల్పుకోలేదు. ఇక్కడ అహ్మద్ సల్లల్లాహు అలైహి వస్సలాం గారి శిష్యులని అర్థం. ఈ రెండు భావాలలో చాలా వ్యత్యాసం గలదు. ఈ పద్యంలో అహ్మద్ అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు. కావున ఈ పద్యంలో వారు ఈసా అలైహిస్సలాం కంటే హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యులు గొప్పవారని తెల్పడం జరిగింది. ఎవరి శిష్యులైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాం కంటే గొప్పవారో వారు కూడ స్వయముగా ఎన్నో విధాలుగా ఈసా అలైహిస్సలాం కంటే గొప్పవారనియే అర్థం. మొత్తానికి హజ్రత్ మూసా అలైహిస్సలాంపై హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి మరొక గొప్పతనం ఏమిటనగా, మూసా పరంపరకు చెందిన చివరి ఖలీఫా జమాఅత్ తమ పరంపర స్థాపకునిపై హజ్రత్ ఈసా అలైహిస్సలాంకు ప్రాధాన్యత నిచ్చింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి ఖలీఫా తమ ప్రియతమ నాయకుని వైభవాన్ని, ఘనతను సుస్థిర పర్చాడు. ఆపై వారు ప్రపంచమంతయు ఎంతో వైభవముగా నేను పొందిన భాగ్యమంతయు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహంతోనే పొందాను అని ప్రకటన చేశారు.

(9) హజ్రత్ మూసా అలైహిస్సలాం తరువాత అవతరించిన ప్రవక్తలందరు కూడ స్వయం ప్రతిపత్తి గలవారే. అయినా కూడ వారు ఎలాంటి నూతన ధర్మశాస్త్రమును తీసుకరాలేదు. కాని వారందరు ప్రత్యక్షముగానే ప్రవక్తుత్వమును పొందారు. ఒక విధముగా చెప్పదలచినచో హజ్రత్ మూసా అలైహిస్సలాం మధ్యవర్తిత్వం లేకుండానే ఆ స్థాయిని పొందారు. మూసా అలైహిస్సలాం బోధనలు మరొకరిని ప్రవక్తుత్వ స్థాయికి చేర్చునట్టివిగా లేకుండెను. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘనత చేకూరుతుంది. హుజూర్ (స) ను అనుసరించి నప్పుడే వారు ప్రవక్తలైనను హుజూర్ (స) అనుగ్రహం వలనే ప్రవక్తుత్వం లభిస్తుంది. వారికి లభించు ప్రతిది ముహమ్మద్ (స) అనుగ్రహం వలనే లభిస్తుంది. హజ్రత్ ఈసా అలైహిస్సలాం హజ్రత్ మూసా అలైహిస్సలాం పరంపరలో ఒకరు అయినప్పటికి వారికి ప్రవక్తుత్వం మాత్రం ప్రత్యక్షముగానే లభించింది. మూసా అలైహిస్సలాం బోధనలలో ఒకరిని ప్రవక్తుత్వ స్థాయికి చేర్చునట్టి సామర్థ్యం లేకుండెను. కాని ఖుర్ఆన్ మజీద్‌కు ఈ విశిష్టత గలదు. ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా అనుసరించు వ్యక్తిని ఖుర్ఆన్ ప్రవక్తుత్వ స్థాయి వరకు చేర్చుతుంది. అయినా కూడ వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ బోధనలకు అనుసందానమయ్యే ఉంటారు.

(10) హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఒక చేతి కర్ర లభించెను. కొన్ని సందర్భాలలో అది పాముగా మారిపోయేది. పాము కాటు వేస్తుంది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖడ్గం వంటి గొప్ప పవిత్ర ఖుర్ఆన్ లభించింది. అది ఎల్లప్పుడు కరుణనే కురిపిస్తూ ఉంటుంది. ఆ ఖడ్గమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు: వ జాహిదుహుం బిహి జిహాదన్ కబీర (ఫుర్ఖాన్: 5) అనగా నీవు పవిత్ర ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేయుము. ఇనుముతో చేసిన ఖడ్గపు యుద్ధం సాధారముగానే ఉంటుంది. అది త్వరలోనే ముగిసిపోతుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ ఎంత గొప్ప ఖడ్గమనగా, శత్రువుల ముందు ఎల్లప్పుడు పని చేస్తూనే ఉంటుంది. ఫలితముగా దాని ద్వారా కరుణా ప్రపూర్ణ ఫలితాలు వెలువడుతూనే ఉంటాయి. ఈ కారణం చేతనే హుజూర్ (స)కు పదే పదే సకల లోకాలకు కరుణామయుడని బిరుధు నివ్వడం జరిగింది. పైగా వారు బోధించినటు వంటి బోధనలు సున్నితత్వమును, ప్రేమను, గౌరవ మర్యాదలకు ప్రతీకారంపై ప్రాధాన్యతను కల్పించునట్లుగా గలవు. ఉదా॥ హజ్రత్ మూసా అలైహిస్సలాం బోధనలలో ఒకవేళ ఎవరైన నిన్ను చెంప దెబ్బ కొట్టినచో నీవు కూడ తిరిగి చెంప దెబ్బ కొట్టుము అని, ఒకవేళ ఎవరైన నీ కన్నును తొలిగించినచో నీవు కూడ అతని కన్నును తొలిగించుము అని, ఒకవేళ ఎవరైన నీ దంతాలు విరగగొట్టినచో నీవు కూడ అతని దంతాలను విరగ గొట్టుము అని గలదు. కాని ఇస్లాం బోధనలు మాత్రం నీవు ఏ అడుగు వేసిన ఆలోచించి, పరిస్థితులను గమనిస్తూ వేయుము, ఒకవేళ శత్రువును క్షమించడంలోనే ప్రయోజనం ఉన్నచో శత్రువును క్షమించుము. అంతేగాని అతనిని శిక్షించాలని పట్టుబట్టకుము. ఎందుకనగా కేవలం సంస్కరణయే నీ ఉద్దేశమై ఉండాలి గాని ప్రతీకారం కాకూడదు.

(11) హజ్రత్ మూసా అలైహిస్సలాం గారికి వారి చేయి తెల్లగా మారునట్టి మహిమను ఇవ్వడం జరిగింది. అనగా వారి చేయి అప్పుడప్పుడు మెరుస్తూ ఉండేది. కాని అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సిరాజే మునీర్ (అహ్‌జాబ్: రుకూ6) అనే గొప్ప బిరుధును ఇవ్వడం జరిగింది. అనగా ప్రకాశించే సూర్యుడు అని అర్థం. సూర్యుడు అన్ని వైపుల నుండి ప్రకాశిస్తుంటాడు కాని ఏదో ఒక వైపు నుండే ప్రకాశించడు. హజ్రత్ మూసా అలైహిస్సలాం గారి ఒక చెయ్యి మాత్రమే మెరుస్తూ ఉండేది. కాని హుజూర్ (స) శరీరమంతయు ప్రకాశిస్తూ ఉండేది. పైగా సూర్యుడు ఎల్లవేళలా కాంతిని వెదజల్లుతుంటాడు. అప్పుడప్పుడు కాదు. కాని హజ్రత్ మూసా అలైహిస్సలాం చెయ్యి మాత్రం అప్పుడప్పుడు మాత్రమే మెరుస్తూ ఉండేది. అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని విషయాలలో మార్గదర్శనం చేయువారు. వారి మార్గదర్శనం ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉంటుంది. అంతేగాని కొన్ని సార్లు అంతమొందుతుంది. కొన్ని సార్లు ప్రారంభమవుతుంది అనేది ఉండదు.

(12) హజ్రత్ మూసా అలైహిస్సలాంను కేవలం ఇస్రాయీలీ సంతతి కొరకు మాత్రమే పంపడం జరిగింది. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వమా అర్‌సల్‌నాక ఇల్లా కాఫ్ఫతన్ లిన్నాసి (సబా: రుకూ3) అనగా మేము నిన్ను మానవజాతినంతటిని ఒకే తాటిపైకి తీసుకరావడం కొరకు పంపించాము. ఇది కూడ వారి గొప్పతనానికి ఒక ప్రకాశించునట్టి నిదర్శనము.

(తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 251).

# ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

## " నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలను ఇప్పుడు ప్రస్తావించెదము. వారి ప్రవక్తృత్వ ప్రకటనకు పూర్వము వారి జాతి వారిని " విశ్వసనీయుడు" మరియు "సత్యవంతుడు" అని నామకరణం చేయుట వారి సద్గుణముల గూర్చి సామూహిక సాక్ష్యముగా నిలిచినది.

అవినీతి నిరూపణ కాని వారు ప్రపంచములో చాలా మంది ఉంటారు. కఠిన పరీక్షను ఎదుర్కొనే అవకాశము రాని వారు కూడ చాలా మంది ఉంటారు. సామాన్య పరీక్షలు వారికి ఎదురైనప్పుడే వారి నిజాయితి తెలియవచ్చును. అయిన కూడ వారి జాతి వారికి ఎలాంటి ఒక ప్రత్యేక నామమును బహూకరించదు. ఎందుకనగా ఒక ప్రత్యేక లక్షణములో ఇతరులందరిని మించి గుర్తింపు పొందినప్పుడే ఆ వ్యక్తిని ప్రజలు ప్రత్యేక నామముతో సత్కరించెదరు. యుద్ధములో పాల్గొను ప్రతి సైనికుడు తన ప్రాణమును పణంగా పెట్టును. కాని ఆంగ్ల జాతి తమ ప్రతి సైనికునికి విక్టోరియా క్రాస్‌ను ప్రధానము చేయదు. లేదా జర్మని జాతి తమ ప్రతి సైనికునికి అయిరన్ క్రాస్‌తో సన్మానించదు. ఫ్రాన్స్‌లో విద్యారంగములో ఆసక్తి కనబర్చువారు లక్షలాది మంది ఉంటారు. కాని ప్రతి ఒక్కరికి లిజన్ ఆఫ్ ఆనర్ పట్టా లభించదు. కనుక ఒక వ్యక్తి " విశ్వసనీయుడు" "సత్యవంతుడు" గా ఉండుటకు అతని ఉన్నతమునకు నిదర్శనము కాదు. కాని ఒక వ్యక్తికి జాతి మొత్తం " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అను బిరుదు ప్రాధానం చేయుట సాధారణ విషయం కాదు. ప్రతి తరములో ఒక్కొక్కరికి " విశ్వసనీయుడు" సత్యవంతుడు" అనే బిరుదు మక్కా ప్రజలు ఇచ్చినను ఆ బిరుదు పొందు వాడు గొప్ప వ్యక్తి అనబడును. కాని అరబ్ చరిత్ర సాక్ష్యముగా అరబ్ ప్రజలు ఏ తరములో ఎప్పుడు కూడ ఏ వ్యక్తికి ఈ బిరుదును ప్రదానం చేయడం జరుగలేదు. వందలాది సంవత్సరముల అరబ్ చరిత్రలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం మాత్రమే ఒక ఉదాహరణగా కనిపించెదరు. అరబ్ వాసులు వారికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రదానం చేసిరి. అరబ్ వందలాది సం॥ల చరిత్రలో జాతిలోని ఒక్క వ్యక్తికి " విశ్వసనీయుడు" " సత్యవంతుడు" అనే బిరుదులు ప్రధానం చేయుట అతని విశ్వసనీయత, సత్యము ఈ రెండింటిలో వారి ఉదాహరణ మరో వ్యక్తిలో ఉన్నట్లు అరబ్‌లు చూడలేదు. సూక్ష్మ దృష్టిలో అరబ్బులు పేరు పొంది ఉంటారు. వారు నిరుపమాణమని తేల్చినది ప్రపంచములో నిశ్చయముగా సాటిలేనిదిగా భావించబడును.

### ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మికత మరియు శారీరక పవిత్రత.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎవ్వరిని దూషించేవారు కాదు. వృధా ప్రమాణములు చేయువారు కాదు. అరబ్‌లో నివసించు వారిలో ఇటువంటి ప్రవర్తన అరుదైన విషయమే. అరబ్బులు అలవాటుగా దుర్భాషలాడేవారని మేము అనలేము కాని నిస్సందేహముగా అలవాటుగా ప్రమాణములు చేసేవారని చెప్పవచ్చును. నేటి వరకు అరబ్‌లో అధికముగా ప్రమాణములు చేయు ఆచారము కొనసాగుచున్నది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను అమితముగా గౌరవించడంతో అసందర్భముగా అతని పేరు ఉచ్చరించుటను ఎప్పుడు ఇష్టపడేవారు కాదు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. సదా దంతములను శుభ్రపరుచుకునేవారు. ఈ విషయమును గూర్చి గట్టిగా వారిట్లు ఆదేశించేవారు. ముస్లింలు ఇబ్బందులకు గురి అగుదురనే భయము నాకు లేనిచో ప్రతి ప్రార్ధనకు ముందు దంతములను శుభ్రము చేయవలెనని నేను ఆదేశించేవాడిని. (మిష్కాత్ కితాబు త్తహారత్)

భోజనము చేయుటకు ముందు కూడ చేతులను శుభ్రపర్చుకునేవారు. భోజనము తరువాత కూడ చేతులను శుభ్రపర్చుకొని పుక్కిలించేవారు. అంతేగాకా ఉడికిన పదార్థములను భుజించిన తరువాత పుక్కిరిల్లనిదే ప్రార్ధనకు వెల్లుటను ఇష్టపడేవారు కాదు. (బుఖారి, కితాబుల్ అత్‌యమహ్)

ముస్లిములు సమావేశమగు ఏకైక స్థలం మస్జిదులు. వాటి పరిశుభ్రత పట్ల వారు ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. పరిశుభ్రమైన గాలిని పీల్చుకొనుటకు సమావేశములు జరుపు సమయంలో మస్జిద్‌లను శుభ్రపర్చి, వాటిని సుగంధపు పరిమళాలతో నింపాలని వారు (స) ముస్లిములను ప్రత్యేకముగా ఆదేశించేవారు.

దుర్వాసన గల పదార్థములు భుజించి మస్జిద్‌లకు రాకూడదని అనుచరులను వారు సదా ఆదేశించే వారు.

రహదారుల శుభ్రత గూర్చి వారు ప్రత్యేకముగా ఆదేశించే వారు. రహదారులలో ఏదేని హాని కర వస్తువులు గాని, రాళ్ళు, ఇబ్బందులకు గురి చేయు వస్తువులు కనిపించినచో వాటిని స్వయముగా వారే దూరం చేసేవారు. రహదరులను శుభ్రపరిచే వ్యక్తులతో అల్లాహ్ ఆనందపడునని అతనికి పుణ్యము చేకూర్చునని వారు (స) తెలుపేవారు.

రహదారులనుమూసివేయుట, రోడ్లకు ఇరువైపుల కూర్చొనుట, బాటసారులకు ఇబ్బంది కలిగించే వస్తువులను పడవేయుట, దారిలో కాలకృత్యాలు తీర్చుకొనుట మొ॥ వాటిని అల్లాహ్ ఇష్టపడడని వారు తెలిపేవారు.

నీటి శుభ్రత పట్ల వారు ప్రత్యేక జాగరూకత కలిగి ఉండేవారు. నిలిచి ఉన్న నీటిలో ఎన్నడు మూత్ర విసర్జన చేయకూడదని తమ అనుచరులకు ఎల్లప్పుడు సూచించేవారు. నిలిచి ఉన్న నీటితో కాలకృత్యములను తీర్చుకొనుటను వారు కఠినముగా నివారించే వారు. (బుఖారి, కితాబుల్ వజూ)

### ఆహారములలో నిరాడంబరత, ధార్మికత:–

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్న పానీయములలో సదా నిరాడంబరతను పాటించేవారు. భోజనములో ఉప్పు అధికమైనను, ఉప్పు లేకున్నను, భోజనము రుచికరముగా లేకున్నను వారు అసంతృప్తి ప్రదర్శించే వారు కాదు. సాధ్యమైనంత వరకు ఇటువంటి భోజనము భుజించి వండిన వ్యక్తి బాధ పడకూడదనే ప్రయత్నించే వారు. మరీ భరించలేనట్లు వండినచో తక్కువ భుజించేవారు. కాని దీనితో నాకు బాధ కలిగినదని బహిర్గతం చేసేవారు కాదు.(బుఖారి).

వారు భోజనము చేయునప్పుడు అహారము వైపు దృష్టి సారించి ఇట్లనేవారు. కొందరు గర్వమును ప్రదర్శించుచు ఒక వస్తువును ఆధారముగా చేసుకొని అవసరము లేని విధముగా భుజించుటను నేను ఇష్టపడను. (బుఖారి కితాబుల్ అత్‌యమహ్)

వారి వద్దకు ఏదైనా తినుపదార్థం వచ్చినప్పుడు అనుచరులలో పంచిపెట్టి తరువాత వారు తినేవారు. ఒకమారు వారి వద్దకు కొన్ని ఖర్జూరములు వచ్చినవి. అనుచరుల సంఖ్యను వారు అంచనా వేయగా ఒక్కొక్కరికి ఏడు ఖర్జూరములు వచ్చుచుండెను. కనుక అనుచరులందరికి ఏడు ఏడు ఖర్జూరములు పంచిరి.

(బుఖారి కితాబుల్ అత్‌యమహ్: అబూహురైరహ్ ఉల్లేఖనము)

హజ్రత్ అబూహురైరాహ్ ఉల్లేఖనం ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు కూడ ఒక్క రొట్టే పుష్టిగా భుజించ లేదు. వారు ఒకసారి దారిలో వెళ్ళుచుండగా కొందరు ఒక మేకను కాల్చి విందు చేసుకొనుచుండగా హుజూర్ (స) వారిని చూశారు. వారు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి విందుకు ఆహ్వానించారు. కాని హుజూర్ (స) తిరస్కరించారు. (బుఖారి కితాబుల్

అత్యమహ్)

దీని అర్థము కాల్చిన మాంసము తినుట వారికి ఇష్టము లేదని కాదు. వారికి సమీపములోనే కొందరు నిరుపేదలు ఆకలితో అలమటి ంచుచుండగా వారి కన్నుల ముందు ఈ విధముగా మేకను కాల్చి తినుటను వారు (స) ఇష్టపడలేదు. వారు (స) కాల్చిన మాంసమును భుజించేవారని ఇతర కథనములతో ఋజువైనది.

హజ్రత్ ఆయిషా (రజి) కథనము ప్రకారము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు వరుసగా మూడు రోజులు పుష్టిగా భుజించలేదు. ఇదే పరిస్థితి వారి మరణము వరకు కొనసాగెను.

(బుఖారి కితాబుల్ అత్యమహ్)

భోజనము పట్ల వారు ప్రత్యేకముగా పాటించిన విషయ మేమనగా ఆహ్వానము అందనిదే ఎవరు ఇతరుల ఇంటికి భోజనమునకు వెళ్ళకూడదు. ఒకసారి వారిని ఒక వ్యక్తి విందుకు పిలిచి, తమ వెంట మరో నలుగురిని కూడ తీసుకొని రాగలరని విన్నవించెను. రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఇంటి వద్దకు చేరుకున్నప్పుడు వారి వెంట ఐదవ వ్యక్తి కూడ ఉన్నాడని తెలిసెను. ఆహ్వానించిన వ్యక్తి బయటకు వచ్చినప్పుడు అతనితో వారిట్లనిరి. మీరు మా ఐదుగురిని విందుకు ఆహ్వానించిరి. మీరు కోరినచో ఇతన్ని అనుమతించగలరు లేనిచో ఇతన్ని తిరిగి పంపుము. అందుకు ఇంటి యజమాని ఇట్లనెను. నేను అతన్ని కూడ ఆహ్వానించుచున్నాను. ఇతడు కూడ లోనికి రావచ్చు ననెను. (బుఖారి కితాబుల్ అత్యమహ్)

వారు ఎల్లప్పుడు బిస్మిల్లాహ్ చదివి భోజనము ప్రారంభించే వారు. భోజనము ముగిసిన తరువాత వారు క్రింది పదాలలో అల్లాహ్‌ను ప్రశంసించేవారు. " అల్ హంద్ లిల్లాహి హందన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి ఘైర ముకఫ్ఫి వలా మౌదుఉ వలా ముస్తఘ్ని అన్‌హు రబ్బన "

అనగా సర్వ ప్రశంసలకు అర్హుడు అల్లాహ్‌యే. అతడే మాకు ఆహారము అందించెను. చాలా చాలా ప్రశంసత, నిష్కల్మశ ప్రశంసత, ప్రశంస హక్కును నేను పూర్తి చేయలేనని భావించెదను. ఎన్నడు ప్రశంసించుటను నిలివేయను. అల్లాహ్ ఏ కార్యము ప్రశంసనీయము కాదని, ప్రశంసకు అర్హత లేదనే ఆలోచన నాకు రాకూడదు. ఓఅల్లాహ్! మమ్ము ఇటులనే చేయుము.

మరి కొన్ని కథనముల ప్రకారము వారు ఒక్కొక్కసారి ఈ క్రింది పదాలలో కూడ దుఆ చేసేవారు. "అల్ హందు లిల్లాహిల్లజి కఫానా వ అర్‌వానా ఘైర ముకఫ్ఫి వలా మక్‌ఫూర"

అనగా సర్వ ప్రశంసలకర్హుడు అల్లాహ్‌యే. అతడే మా ఆకలి, దాహార్తిని తీర్చును. అతన్ని ప్రశంసించుటలో మేము ఎన్నడు అలసిపో కూడదు, ఎన్నడు మేము అతని పట్ల కృతఘ్నులుగా మారకూడదు.

పుష్టిగా తినక ముందే భోజనమును ముగించమని అనుచ రులను వారు సదా ఆదేశించేవారు. ఒక వ్యక్తి ఆహారము ఇద్దరికి సరిపోవలెనని వారనేవారు. (బుఖారి కితాబుల్ అత్యమహ్)

వారి గృహములో ఏదేని రుచికరమైన వంటకము వండినచో ఇరుగు పొరుగు వారికి కూడ ఇవ్వవలెనని గృహిణులను వారు ఆదేశించేవారు. (ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిలహ్)

తమ చుట్టు ప్రక్కల వారికి తరచు కానుకలు పంపేవారు. నిరుపేదలైన తమ అనుచరులలో ఎవరైనా ఆకలితో వున్నారా అనే విషయమును వారి ముఖ కవలికలతోనే పసిగట్టేవారు.

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఒకసారి వారు చాలా రోజులుగా ఆకలితో ఉండిరి. ఏడు పూటలు వారు భోజనం చేయనందున ఏర్పడిన ఆకలి బాధతో వారు ఒకరోజు మస్జిద్ ద్వారము ముందు నిలబడిరి. దైవికముగా హజ్రత్ అబూబకర్ (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. పేదలకు ఆహారము తినిపించే ఆదేశము గల ఒక సూక్తి భావమును గూర్చి వారిని అడిగిరి. వీరికి ఈ సూక్తి భావము తెలియదని హజ్రత్ అబూబకర్ (రజి) భావించి, ఆ సూక్తి భావమును తెల్పి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ సంఘటనను ఇతరులకు తెలుపేటప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి)నకు నా కన్న ఎక్కువ పవిత్ర ఖుర్‌ఆన్ భావము తెలుసునా?.వారు ఈ సూక్తి భావమును గమనించి నా ఆకలి తీర్చేదరని నేను ప్రశ్నించితినని కోపగించుకునేవారు. ఇంతలోనే హజ్రత్ ఉమర్ (రజి) కూడ అక్కడికి వచ్చిరి. వారిని కూడ నేను ఈ సూక్తి భావమును అడిగితిని. హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఈసూక్తి భావమును తెలిపి అక్కడినుండి వెళ్ళి పోయిరి. అనుచరులు యాచించుటను ఇష్టపడేవారు కాదు. అబూ హురైరహ్ (రజి) ఇట్లు తెల్పిరి. ఇక అడుగనిదే ఆహారము లభించదని భావించి నేను నిర్ఘాంతపోయి ఆకలి బాధ భరించలేక క్రింద పడిపోవు చుంటిని. నేను ద్వారము నుండి ముఖము త్రిప్పక ముందే ఎంతో ప్రేమతో కూడిన పిలుపు వినిపించినది. అబూహురైరహ్! అబూ హురైరహ్! అని నన్ను ఎవరో పిలుచుచుండిరి. నేను నా ముఖమును త్రిప్పి చూడగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటిలోని కిటికి వద్ద నిలబడి నవ్వుచుండిరి. ఓ అబూహురైరహ్! ఆకలితో ఉ న్నావా? అని ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్! అవును ఆకలితో ఉన్నానని సమాధానం ఇచ్చితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంట్లో కూడ భుజించుటకు ఏమియు లేదు. ఇప్పుడే ఒక వ్యక్తి పాలు పంపించినాడు. నీవు మస్జిద్‌లోకి వెళ్ళి చూడుము. మన వలే ఎవరైన ఆకలితో ఉండవచ్చుననిరి. అప్పుడు అబూహురైర (రజి) తన మనస్సులో నేను ఎంతో ఆకలితో ఉన్నాను. నేను ఒక్కడినే ఆ పాలను త్రాగగలను. అలాంటింది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరులను కూడ పిలుచుకొని రమ్మని ఆదేశించిరి. ఇకపై నాకు సరిపడునన్ని పాలు కూడ లభించవని ఆలోచించుకోసాగిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున వారు మస్జిద్‌కు వెళ్ళి చూడగా మరో ఆరుగురు కూర్చొని ఉన్నారు. వారిని


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరవున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
HYDARABAD, TELANGANA.
Mobile:98663 58609,75693 58609.
email: javidashu123@gmail.com

కూడ వెంటబెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారము వద్దకు వచ్చిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆరుగురిలో ఒకరికి పాల పాత్రను ఇచ్చి త్రాగమని ఆదేశించారు. అతడు పాలు త్రాగి ఆగిన పిమ్మట మరికొన్ని పాలు త్రాగమని బలవంత పెట్టిరి. మూడవ సారి కూడ బలవంతపెట్టి అతనితో పాలు త్రాగించిరి. ఈ విధముగా ఆ ఆరుగురికి వరుసగా వారు (స) పాలు త్రాగించిరి. ప్రతి సారి ఇక నాకు వరకు వచ్చేసరికి ఏమియు మిగలవని నేను ఊహించుకునే వాడిని. అలా ఆ ఆరుగురు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పాల పాత్రను నాకు అందించారు. ఆ పాత్రను చూడగా అందులో చాలా పాలు ఉన్నట్లుగానే కనిపించినవి. నేను పాలు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బలవంతపెట్టి మూడుసార్లు నాతో పాలు త్రాగించారు. నేను త్రాగిన తరువాత మిగిలిన పాలను స్వయముగా వారు త్రాగి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ ద్వారమును మూసివేసిరి.

(బుఖారి, కితాబు ౘిఖాఖ్)

అల్లాహ్ తాలానే నమ్ముచు ఆకలి బాధను భరించవలెనని, సైగలతో కూడ ఇతరులను అడుగరాదని అబూహురైరహ్ (రజి)కు సూచించుట కొరకే బహుశ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందరి తరువాత వారికి పాల పాత్ర ఇచ్చి ఉండవచ్చును.

హుజూర్ (స) కుడి చేతితోనే భుజించే వారు. మంచినీళ్ళు కూడ కుడి చేతితోనే త్రాగేవారు. మంచినీళ్ళు త్రాగునప్పుడు మూడు సార్లు మధ్యలో ఆగి శ్వాస తీసుకొని త్రాగేవారు. ఇందులో ఒక వైద్య చిట్కా గలదు. ఒకే శ్వాసలో త్రాగడం వలన నీటి ఒత్తిడి వలన జీర్ణకోశము చెడిపోవును. ఆహారములో తాజాగా ఉన్న పదార్థములనే భుజించ వలెననే నిబంధనను వారు ఎల్లప్పుడు పాటించేవారు. కాని నిరుపేదల హక్కులకు భంగము కలగకుండా జాగ్రత్త పడేవారు. వారు చాలా సాధారణ ఆహారము తీసుకునేవారు. కాని ఎవరైన రుచికరమైన భోజనమును అందించినచో దానిని తిరస్కరించకుండా స్వీకరించేవారు. రుచికరమైన ఆహారము కొరకు వెదికేవారు కాదు. తేనే, ఖర్జూర వారికి అత్యంత ఇష్టకరమైనవి. ఖర్జూర పండుకు విశ్వాసికి ఒక బంధమున్నదని వారు (స) ప్రవచించే వారు. ఖర్జూరపు ఆకులు, పొట్టు కాయ, పండు, గింజలు అన్ని ప్రయోజనకరమైనవే. అందులో ఏ పదార్థము వృధా కాదు. అటులనే విశ్వాసి చేయు ఏ కార్యము కూడ వృధా కాదు. అతని ప్రతి కార్యము మానవ జాతికి లాభదాయ కముగా నుండును.

దుస్తువులు, ఆభరణాలలో హుజూర్ (స) నిరాడంబరత.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుస్తువుల విషయములో కూడ చాలా నిరాడంబరతను ఇష్టపడేవారు. వారు సాధారణముగా చొక్కా, లుంగి లేదా చొక్కా, పైజామా ధరించేవారు. వారు లుంగి పైజామాను చీలమండలి పైన మోకాళ్ల క్రిందికి ధరించే వారు. మోకాళ్లు లేదా మోకాళ్ల కన్న పైభాగములో ఉన్న శరీరము నగ్నముగా ఉంచుటను వారు ఇష్టపడేవారు కాదు. తప్పనిసరి పరిస్థితులలో తప్ప వారు మానవ దుస్తువులలో గాని తెరలలో గాని చిత్రములు గల వస్త్రమును ఇష్టపడేవారు కాదు. అన్యారాధనకు చిహ్నాములుగా నున్న పెద్ద చిత్రములను అస్సలు అనుమతించే వారు కారు. ఇటువంటి ఒక వస్త్రము ఓ రోజు వారి గృహములో వేలాడదీసి ఉండగా దానిని చూచి వెంటనే తొలగింపజేసిరి. అన్యారాధనను కలిగించని చిన్న చిన్న చిత్రములు గల వస్త్రములను విస్మరించే వారు. పట్టు వస్త్రములు వారు ధరించేవారు కారు. పట్టు వస్త్రములను ధరించుటను ఇతర పురుషులకు కూడ అనుమతించే వారు కాదు. రాజులకు లేఖలు వ్రాయునప్పుడు వారొక ముద్రగల ఉంగరము చేయించుకున్నారు. కాని వారు ఆ ఉంగరమును బంగారముతో కాకుండా వెండితో చేయించుకున్నారు. ఎందుకనగా నా సమాజ పురుషులు బంగారము ధరించకూడదని అల్లాహ్ ఆజ్ఞాపించెను. పట్టు వస్త్రములు, బంగారు ఆభరణాలు ధరించు అనుమతి స్త్రీలకు నిస్సందేహముగా ఉండెను. ఈ విషయములో వారు కూడ హద్దులు దాటకూడదని ఉపదేశించారు. ఒకసారి పేదల కొరకు వారు విరాళాలు సేకరించారు. ఒక మహిళ ఒక చేతి కడియమును తీసి వారికి ఇచ్చినది. అందుకు రెండవ చేయి నరకము నుండి తప్పించుటకు అర్హత లేనిదా? అని వారడిగిరి. అందుకు ఆ మహిళ రెండవ కడియమును కూడ తీసి పేదల కొరకు ఇచ్చినది. వారి సతీమణుల ఆభరణాలు కూడ ఉండి లేనట్టుగానే ఉండేవి. అనుచరుల స్త్రీలు కూడ వారి బోధనలను పాటించి ఆభరణములను చేయించు కొనుటకు వెనుకాడేవారు. పవిత్ర ఖుర్ఆన్ బోధనానుసారము ధనమును కూడబెట్టుట పేదల హక్కును హరించుటయే అని వారు తెలిపేవారు. అందుకే వెండి, బంగారములను తమ ఇళ్లలో కూడబెట్టు కొనుట జాతీయ ఆర్థిక స్థితికి గొడ్డలి పెట్టు, నేరమని భావించేవారు.

ఒకసారి హజ్రత్ ఉమర్ (రజి) " మీతో మాట్లాడుటకు అగ్రదేశాల రాజుల దూతలు వస్తున్నారు. కావున మీరొక విలువైన వస్త్రముల జత కుట్టించుకొని ఇటువంటి సందర్భములలో ధరించమని" వారికి సలహా ఇచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) సలహాను విని కోపగించు కొనిరి. ఆపై అల్లాహ్ నన్ను ఇలాంటి ఆడంభరమైన జీవనం కోసం పుట్టించలేదు, అట్టి జీవనం గర్వితుడిని చేయును. మేము ధరించే దుస్తువులు ఎలా ఉన్నను మేము మాత్రం వాటితోనే ప్రపంచీకులను కలుసుకొందుమని సమాధానం ఇచ్చారు.

ఒక సందర్భములో వారికి పట్టువస్త్రములను బహుకరించగా వారు ఆ వస్త్రములను హజ్రత్ ఉమర్ (రజి) గారికి కానుకగా ఇచ్చారు. మరసటి రోజు హజ్రత్ ఉమర్ (రజి) ఆ వస్త్రములను ధరించి తిరుగు చుండగా చూసి అసంతృప్తికి గురి అయ్యారు. విషయం తెలుసుకున్న హజ్రత్ ఉమర్ (రజి) ఓ రసూలుల్లాహ్ ! ఈ వస్త్రములను మీరే కదా నాకు కానుకగా ఇచ్చితిరని విన్నవించగా , ప్రతి వస్తువును మనమే వాడుకోవాలని ఎక్కడా లేదు కదా? అని సమాధానం ఇచ్చిరి. అనగా ఈ పట్టు వస్త్రములను నీ భార్యకు గాని, నీ కుమార్తెకు గాని ఇచ్చినచో బాగుండును కదా?. లేదా మరో విధముగా వీటిని ఉపయోగించుకున్నచో బాగుండును కదా? వీటిని దుస్తువులుగా వినియోగించడం మంచిది కాదని అర్థం.

ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను నేను విశ్వసించినట్లు ఇనుమంత కూడ తేడా లేకుండా నాకందిన అల్లాహ్ వాణిని కూడ నేను విశ్వసింతును. వరుస సంకేతములతో దాని సత్యము నాపై స్పష్టమైనది. నాపై అవతరించుచున్న పవిత్ర దైవవాణి హజ్రత్ మూసా, హజ్రత్ ఈసా, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై తన శాసనమును అవతరింపజేసిన అల్లాహ్ శాసనమని నేను దైవ గృహములో నిలబడి ప్రమాణముతో చెప్పగలను. నా కొరకు భూమ్యాకాశములు కూడ సాక్ష్యమిచ్చినవి. నేను అల్లాహ్ ప్రతినిధినని భూమ్యాకాశములు ప్రకటించినవి.

**SUFI AHMAD**

**Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

నా తల అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మట్టిపై అంకితమైనది
నా హృదయము ఎల్లప్పడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకై త్యాగమై వుండును

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యము

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆత్మలో ఒక విచిత్ర కాంతి వుంది
ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిధిలో ఒక విచిత్ర వజ్రము వుంది

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెలిమ నుండి విముఖులైన
అవివేకుల మనసులపై నాకు ఆశ్చర్యము కలుగుతుంది

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి వైభవము గల
వ్యక్తి నాకు ఇహ పరలోకములో తెలియదు

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులలో వున్నటువంటి
ఈ నీచమైన కీటకమును అల్లాహ్ తఆలా స్వయముగా కాల్చి వేయును

నువ్వు మనసు తుచ్ఛ కోరికల నుండి తప్పించుకోదలచినచో
నువ్వు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులలో చేరుము

అల్లాహ్ తఆలా నిన్ను ప్రశంసించాలని నువ్వు కోరుకున్నచో
మనస్ఫూర్తిగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశంసకుల్లో చేరిపొమ్ము

నువ్వు సత్యమునకు నిదర్శనము ఆశించినచో నువ్వు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం
ప్రేమికునిగా మారుము, ఎందుకనగా ముహమ్మద్ (సల్లం) స్వయంగా ముహమ్మద్ సాక్ష్యము

నా తల అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మట్టిపై అంకితమైనది
నా హృదయము ఎల్లప్పడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకై త్యాగమై వుండును

నాకు మరో ఉపాధ్యాయుని పేరు నాకు తెలియదు
నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పాఠశాలలో మాత్రమే చదివినాను

ఓ అవివేకుడా! మార్గభ్రష్టుడా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం
పదునైన ఖడ్గము పట్ల నువ్వు జాగరూకుడవై వుండుము

జాగ్రత్త వహించుము! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము,
ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకాశిస్తున్న కాంతి నిరాకరుడా!

ఇప్పడు నిజంగానే మహిమ అదృశ్యమైనది, కాని నువ్వు వచ్చి
ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసులలో దానినిప్పడు చూడవచ్చును

❀❀❀

**EDITOR**
EDITOR: SYED RASOOL NIYAZ
SUB-EDITOR: MUHAMMAD AKBAR
Mobile: +9199486 92101
Website : akhbarbadrqadian.in
: www.alislam.org/badr
E-mail :
badrqadian@rediffmail.com

Registered with registrar of the newspapers for India at No. PUNTEL/2016/68817

వార పత్రిక
బదర్
ఖాదియాన్

# Weekly BADAR Qadian

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 5 Thursday 13 - August 2020 Issue. - 33

MANAGER
**NAWAB AHMAD**
Tel : (0091) 94170-20616

**SUBSCRIPTION**
ANNUAL: Rs. 500/-



عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ اَنَّ النَّبِیَّ صَلَّى اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ قَالَ

”صَلَاةٌ فِیْ مَسْجِدِیْ هٰذَا

خَیْرٌ مِنْ اَلْفِ صَلَاةٍ فِیْمَا سِوَاهُ اِلَّا الْمَسْجِدَ الْحَرَامَ“

(صحیح بخاری، کتاب فضل الصّلوٰة فی مکة والمدینة)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించారు.

నా ఈ మస్జిద్ (అనగా మస్జిద్ నబ్వీ సల్లం)లో ఒక్క పూట నమాజ్ ఇతర మస్జిదుల లో ఒక వెయ్యి నమాజుల కంటే ఉత్తమము. మస్జిదె హరామ్ తప్ప.

(సహీ బుఖారి, కితాబ్ ఫజ్లుస్సలాతి ఫీ మక్కతి వల్ మదీనతి)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Hafiz Syed Rasool Niyaz